ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

నవంబర్ 01, 2009

నవ్వు నైపుణ్యాలకు 'నంది' పురస్కారాలు

హ్యాపీబర్త్‌డే

(2009 నవంబర్ 1 నుంచి 2009 నవంబర్ 7 వరకు)

జె.పరిమళ
1సం॥, 1-11-2008
శ్రీలత-రాఘవేంద్ర
అనుగొండ-కర్నూలు జిల్లా

భీంపల్లి సాహితి
04-11-2005
స్వరూప-శ్రీకాంత్
మహబూబ్ నగర్

ఎ.వైష్ణవి
8సం॥, నవంబర్-4
రమ-శ్రీనివాస్
రుద్రారం-మెదక్ జిల్లా

ఆహ్వానం

మీ చిన్నారులకు కూడా ఇలా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలని ఆశపడుతున్నారా! అయితే ఆలస్యం ఎందుకండి! వెంటనే పోస్ట్ కార్డు తీసుకోండి. దాని మీద మీ బాబు- పాప పేరు , పుట్టిన తేదీ, నెల, సంవత్సరం, ఊరు , తల్లిదండ్రుల వివరాలు రాసి పోస్ట్ చేయండి. అన్నట్టు కార్డు పై కలర్ ఫొటో అతికించడం మరువకండి. అయితే మీ చిన్నారి వివరాలను 15 రోజుల ముందుగానే మాకు అందేవిధంగా పంపగలరు.

మా చిరునామా
హ్యాపీ బర్త్‌డే, ప్రజాశక్తి ప్లాట్ నెం. 21/1,
ఎం.హెచ్ భవన్
ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి,
హైదరాబాద్-500 020
email- venkateshcartoon@gmail.com

పోతన్ ఆదిత్య
2సం॥,నవంబర్-7
మానస-మధుసూదనరావు
నగరి-చిత్తూరు జిల్లా

బి.గణేష్
నవంబర్-30
గోవిందమ్మ-సాయన్నచారి
ఓల్డ్ భువన్‌పల్లి-హైదరాబాద్

కోటగిరి రాధాకృష్ణ
నవంబర్-2002
వనజారాణి-గంగాశ్రీనివాస్
మెటుపల్లి-కరీంనగర్ జిల్లా

కె.కార్తీక్ రెడ్డి
1సం॥,నవంబర్
అరుణ-వీరారెడ్డి
ఉప్పల్-హైదరాబాద్

పి.మానస
నవంబర్-2006
జ్యోతి-భూపాల్‌రెడ్డి
కూరెళ్ల-నల్గొండ జిల్లా

మనలో మాట

పిల్లదోమ



అదో మురికివీధి. దోమలకు అదో స్వర్గధామం. అలాంటి వీధులకు కొదవలేదు మనదేశంలో. ఆ వీధిలో ఆడుతూ, పాడుతూ, తేలుతూ, ఈదుతూ, కేరింతలు కొడుతూ...వేలాది దోమలు మహా బిజీగా, ఖుషీగా వున్నాయి. ఈలోగా ఓ బుల్లి దోమ కంగారుగా, ఆదుర్దాగా దూసుకొచ్చి...

"భాగో...భాగో! పారిపోండి. మనకిక ఈ స్వర్గంలో వుండే అదృష్టం లేదు. వుంటే ప్రాణాలే పోతాయి. ఇక్కడినుంచి తట్టాబుట్టా సర్దుకుని పారిపోదాం పదండి. భాగో భాగో" అని అరిచి చెప్పసాగింది.

విషయం అర్థంకాక, విరుచుకుపడనున్న ప్రమాదం గురించి తెలీక...మిగతా దోమలు గాబరాగా "కొంపదీసి ఆ కేసీఆర్ మీటింగ్‌కిగాని వెళ్లొస్తున్నావా ఏంటి? వాళ్లు వాళ్లు ఎట్టా కొట్టుకు చచ్చినా మనం మాత్రం ఈ సువిశాల తెలుగుదేశంలో ఎక్కడైనా వుండొచ్చు...కంగారుపడక కాసేపు ఆ మురుగు నీళ్లల్లో కూర్చో. అన్నీ సర్దుకుంటాయ్" అంటాయి.

బుల్లి దోమ మరింత డీలా పడిపోయింది..."మన సీఎం దోమలపై యుద్ధం ప్రకటించారు. మనం ఎక్కడ ఏమూలన దాక్కున్నా వదలకుండా వెదికి వేటాడి చంపమని అధికారులకు ఆర్డర్ వేశారు. మురికివాడలను శుభ్రం చేయాలని, నీరు నిల్వ లేకుండా చూడాలని, చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తేయాలని దాఖీదులిచ్చారు. ఇవన్నీ జరిగితే మన గతేంకాను! మీసంగతేమోగానీ...నేను పుట్టి నాలుగు రోజులు కూడా కాలేదే! అప్పడే నాకు నూరేళ్లు నిండనున్నాయని తెలిసి నిదానంగా ఎలా వుండగలను?" అంటూ శోకాలు మొదలెట్టింది. దోమలన్నీ దాని చుట్టూ చేరి ధైర్యవచనాలు మొదలెట్టాయి. ఈలోగా ఓ వృద్ధ మశ్చరమొకటి కళ్లజోడు సరిచేసుకుంటూ వచ్చింది.

"పిచ్చి సన్నాసీ! పుట్టి నాలుగు రోజులే అయింది కదా. అందుకే హైరానా పడ్తున్నావు. ఇలాంటి మాటలు, హుకుంలు ఎన్ని వినలేదు. ఎన్ని కనలేదు. అనవసరంగా కంగారుపడి అందరినీ కంగారు పెట్టకు" అంటూ మందలించింది. అంతలోనే ఏదో గుర్తొచ్చినట్టు

"అయినా చెత్తకుప్పలూ, మురికినీరుతో రాష్ట్రం కళకళలాడుతోందంటే నేతల పుణ్యమే కాదా! పత్రికల్లో మన కారణంగా జబ్బులపాలైన వారి సంఖ్యను, మరణించిన వారి సంఖ్యను అధికారులు తగ్గించి మరీ చెప్తారు గమనించలేదా! 'పై'నుంచి సూచనలేవీ అందకుండా అలా చేశారంటావా? మనల్ని మట్టుబెట్టడానికి సర్కార్‌వారు నిధుల్విరు. నిజంగానే మనల్ని మట్టుబెడితే దోమల మందుల కంపెనీలు ఏమైపోయేవి. సర్కారోళ్లకు ఆ మాత్రం తెలీదంటావా? అనుభవంతో చెప్తున్నా... మనకు ఓటు లేకపోయిందిగానీ... వుంటేనా! ఇలాంటి సర్కార్‌లను మరో పదింటిని ఎన్నుకోలేకపోయామా?" అంటూ ముసలి దోమ వెళ్లిపోయింది. జ్ఞానోదయంతో పిల్లదోమ మొహం వెలిగిపోయింది.

♦♦♦

ఏమైనా దోమ నిజాయితీని మెచ్చుకోవాల్సిందే! ★

ఈ సంచికలో....

టపా	...	2
కవిత్వమ్	...	3
రుచి	...	7
కొత్త పుస్తకాలు	...	8
ఆరోగ్యం	...	10
నవ్వుల్ పువ్వుల్	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
క్రైమ్ కథ	...	18
కథ	...	20
చూద్దామా	...	22

ఇంకా...

స్ఫూర్తి ... 4

ఒక శోధన
ఒక ప్రక్షాళన



తెల్సా ... 6

పొదవాటి కుక్క

మనసా తెలుసా? ... 19

ఇవ్వడానికీ ధైర్యముండాలి



'ఛంఘిజ్‌ఖాన్' స్ఫూర్తి బాగుంది

తెన్నేటి సూరి ఛంఘిజ్‌ఖాన్ నవలను ఎస్వీ చక్కగా వివరించారు. దీంతో ఆ నవలను చదవాలనిపిస్తోంది. విశ్వ విజేత ఛంఘిజ్‌ఖాన్ భారత దేశం గుండా వెళ్లాలనుకున్నాడు. ఎందువల్లనో అతను ఆ నిర్ణయం మార్చుకున్నాడు. అలా పయనించి వుంటే భారతదేశ చరిత్ర మరోలా వుండేది. అందుకే "నాదిర్షా ఛంఘిజ్‌ఖాన్ ఎవరైతేనేమి ఒక్కొక్కడూ నర హంతకుడే" అని మహాకవి శ్రీశ్రీ అన్నారు. ఛంఘిజ్‌ఖాన్ యుద్ధనిపుణుడు మాత్రమే కాదు, గొప్ప అడ్మినిస్ట్రేటరు కూడా. డాక్టర్ సత్యనారాయణగారు ఛంఘిజ్‌ఖాన్ వల్ల స్ఫూర్తి పొందలేదు. తెన్నేటి సూరి నవలా రచన వల్ల స్ఫూర్తి పొందారు. నవలా రచన వేరు, చరిత్ర రచన వేరు. శ్రీ సత్యనారాయణ గారు శారీరకంగా పోరాడే మనిషి. రచయితగా, మేధోపరంగా పోరాడే మనిషని ఆయన రచనలవల్ల అర్థమౌతోంది. నిండైన జీవితం గల మన్నాడే నలభై ఏండ్లు సంగీతంలోనే వుండడం గొప్ప విషయం. భార్య చనిపోయిన భర్త, ఆస్తులు కొడుకుకు వద్దన్న తండ్రి. అందువల్ల ఏమీలేని అనాథ జగన్నాథం. అయితే తిరిగి ఆరోగ్యం సంపాదించుకున్నవాడు. చచ్చేదాకా జీవించాలన్న ధృఢసంకల్పం గలవాడు జగన్నాథం. ఆశ్రమ నియమాలు వదిలేసి కొడుకని ఫీజులు వదిలేయడం నిర్వాహకుడి లక్షణం కాదు. కుటుంబ నిర్వహణ తెలిసి వుంటే గత చరిత్రను వదిలి కొత్త చరిత్రకు పోయేవాడు కాదు. రచయిత ఓ.ప్రకాశరావు జగన్నాథ రావుని వృద్ధాశ్రమానికి పంపడమొక పరిష్కారంగా చూపారు. చిక్కేమంటే స్వయం పోషకులుగా వృద్ధులు మన సమాజంలో జీవిస్తున్నారు.

ఇలిపిల్ల సూర్యనారాయణ,
భీమనవారిపేట, విజయవాడ.

ఆసక్తికలిగిస్తున్న 'స్ఫూర్తి'

స్నేహ ఆదివారం అనుబంధంలో స్ఫూర్తి శీర్షిక బాగా ఆసక్తిదాయకంగా, వుపయోగకరంగావుంది. ఉదాహరణకు దళారి పశ్చాత్తాపం చాలామందిమి చదివి వుంటాం. షాపులో శీర్షిక చూసి చదివిన వాళ్లు మాత్రం కొద్దిమంది కూడా వుండరు. ఈ సమీక్ష చదివి ఆ పుస్తకం కొని, చదివిన వారి సంఖ్యే ఎక్కువ. చాలా సార్లు చదివి గుర్తుంచుకుందాం అనే ఆరాటాన్ని వృద్ధిచేసే పుస్తకం అది. ఇప్పటి వరకూ పుస్తకాల పరిచయం మామూలుగా జరిగేది. ఇప్పుడు ఒక రచయిత స్ఫూర్తితో ఇస్తున్న సమీక్ష చదువరులకు ఒక గైడ్‌లా వుంటోంది. చదవాలనే కుతూహలం కలిగిస్తోంది. ఈ శీర్షికలో చాలా పుస్తకాల గురించి రాసిన విధానం బాగుంది. మనలోమాట కూడా చాలా బాగుంది. ఒకనాటి సత్యం ఇప్పుడు చదువుతున్నామే కానీ ఆచరించలేకపోతున్నాము. కానీ సత్యమేదో దానిని ధైర్యంగా అమలు జరిపిన వారిని, ఎలా అమలు జరపాలన్న అంశాన్నీ మనం తెలుసుకోవడం, గుర్తుచేసుకోవడం అవసరం. సత్యానికీ, న్యాయానికీ మంచిరోజు వస్తుందని ఉద్యమించేవారికి మంచి స్ఫూర్తినిస్తుంది.

యలమంచిలి మురళీధర్,
విజయవాడ.

'నోబుల్...' బాగుంది

అక్టోబర్ 18 ఆదివారం అనుబంధంలో అట్టమీది కథ "ప్రతిభకు పట్టాభిషేకం" చదివిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో అవిరళ కృషి చేసినందుకుగాను ప్రతియేటా ప్రకటించే నోబుల్ బహుమతులలో భాగంగా ఈ సంవత్సరం భారతీయ సంతతికి చెందిన అమెరికన్ శాస్త్రవేత్త వెంకట్రామన్ రామకృష్ణన్ రసాయన శాస్త్రంలో నోబుల్ బహుమతి అందుకోవడం అభినందనీయం. పురుషులతో పాటు మహిళలూ బహుమతులు గెలుచుకోవడం అరుదైన విషయంగా చెప్పవచ్చు. చూద్దామాలో పురాతన పుణ్యక్షేత్రం 'పండరీపురం' చదివిన తర్వాత ముక్తిధామ్, చంద్రభాగ, విఠల మందిరం గురించి, అక్కడ జరిగే ఉత్సవాల గురించి విపులంగా తెలుసునే అవకాశం కలిగింది. మహారాష్ట్ర సంస్కృతికి చిహ్నంగా నిలిచిన పండరీపురాన్ని దర్శించాలనే తపన కలిగింది. ఈవారం మంచి శీర్షికలు, కథలు అందించిన ప్రజాశక్తి స్నేహకు అభినందనలు.

కామిడి సతీష్ రెడ్డి,
పరకాల, వరంగల్.

ఈ దీపావళికి అన్ని దినపత్రికలూ ఆదివారం అనుబంధాన్ని దాటేసినా ప్రజాశక్తి స్నేహను యథావిధిగా పాఠకులకు అందించడం అభినందనీయం. ఈ వారం ఎస్వీ పరిచయం చేసిన ఛంఘిజ్‌ఖాన్ నవలను నేను చాలా సార్లు చదివాను. కానీ ఎస్వీ చెప్పిన విధానం చదివాక ఆ పుస్తకం కొత్తగా అనిపించి మళ్లీ చదవాలనిపిస్తోంది.

స్నేహజ్యోతి, హైదరాబాద్.

యువత చదవాల్సిన నవల 'ఛంఘిజ్‌ఖాన్'

స్నేహలో తరతరాలకు స్ఫూర్తిదాయకమైన "తెన్నేటి సూరి" అనుసృజన అయిన ఛంఘిజ్‌ఖాన్ నవలను గురించి అందించిన వివరణాత్మకమైన సమాచారం ఆ అద్భుతమైన నవలను అక్షరాలా చదివిన అనుభూతి కలిగింది. నిజంగా టెమూజిన్ సాహసం, వీరత్వం, నాయకత్వ లక్షణాలు, వ్యూహరచనలతో తన మంగోల్ తండాకు ఎలా సహకరించి, తన జాతి ఔన్నత్యాన్ని ప్రపంచస్థాయిలో ఎలా చాటాడో స్ఫూర్తివంతంగా అర్థమయ్యింది. ప్రతి సాహితీవేత్తా, ముఖ్యంగా యువతరం తప్పక



చదవాల్సిన నవల. కొందరికే పరిమితమైన ఇలాంటి అద్భుత సాహితీ సంపదను ఇలా అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ప్రశంసనీయం. ఈవిలువైన కృషిలో భాగస్వామ్యులైన ఎస్వీకి, ప్రజాశక్తి స్నేహ విభాగంవారికి అక్షరాభివందనాలు.

అమ్మిన శ్రీనివాసరాజు,
చర్ల, ఖమ్మం.

'మనలో మాట' తెలుసుకోవలసిందే

"మనలో మాట" శీర్షికలో ఇదేం న్యాయంలో పేర్కొన్న అంశాలు న్యాయమూర్తుల గురించి తెలుసుకోవలసినవే. న్యాయమూర్తి దినకరన్ 500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి బయటపడ్డాడు. చాలామంది న్యాయమూర్తులు నిజాయితీ పరులున్నారు. కొంతమంది లంచగొండులు, అక్రమార్జనాపరులు ఉన్నారు. వారికి న్యాయవాదులు మధ్యవర్తులుగా వ్యవహరించడం జరుగుతూనే వుంది. నేరస్తులు బయటపడుతూనే వున్నారు. సివిల్ కేసుల్లో కూడా అవినీతి కొనసాగుతూనే వుంది. కోర్టుల్లో లంచగొండితనం న్యాయం గొంతు నొక్కుతున్నది. మంగోల్ ప్రజల ప్రేమ పాత్రుడు ఛంఘిజ్‌ఖాన్ గురించి వివరించినందుకు ధన్యవాదాలు.

టి. శ్రీరామమూర్తి,
గాజువాక, విశాఖ.

★

ఇంతకు ముందు ఎప్పుడూ లేనిస్పె షల్ ఆఫర్

ఈ అద్భుత అవకాశం 2500 మందికి మాత్రమే.

రూ.510/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	+	డివిజన్-2	+	డివిజన్-3	=	ఇవన్నీ
రూ.130/-		రూ.170/-		రూ.210/-		రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ. 130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ. 210/-

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పాకెట్ సైజులో)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ, డైరీ సైజు 12 cm X 17.5 cm లోనూ (ఆఫ్‌సెట్ మల్టీకలర్ కవర్‌తో) ఉంటాయి. విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతీ సంవత్సరానికి క్రొత్త డైరీగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేకంగా రూపొందించబడిన డైరీ. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

కొత్త సంవత్సర కానుక



STUDENTS' ENGLISH INSTITUTE

Post Bag No. 8569,
New No. 203,(D) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు, ఒక డైరీ మరియు 4 ఉచిత పుస్తకాలు ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి సైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.
(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

5006-122

స్పెషల్ ఆఫర్ కూపన్.

Name: ....

Address: ....

....

.... Pincode: [ ][ ][ ][ ][ ][ ]

స్ఫూర్తి



కె.శాంతారావు,

నాటక దర్శకులు, రచయిత.

ఒక శోధన ఒక ప్రక్షాళన

అవి విజయవాడలో ప్రజాశక్తి దినపత్రికగా పునరావిర్భావం చెందుతున్న రోజులు(1981). పెద్దలు కామ్రేడ్ మోటూరు హనుమంతరావుగారి నేతృత్వంలో బొమ్మారెడ్డిగారు, ఎ.కె.ఆర్.బి కోటేశ్వరరావుగారు జర్నలిస్టు బృందానికి శిక్షణ నిస్తున్నారు. డి.వై.ఎఫ్.ఐ. కృష్ణాజిల్లా మహాసభల వ్యాసరచన పోటీలో విజేతగా అర్హత సంపాదించి, ఆ బృందంలో నేను కూడా ఒకణ్ని కావడం నా అదృష్టం.

ఆఫీసులో పగలు పాత్రికేయ శిక్షణ, అందునా కమ్యూనిస్టు పాత్రికేయ శిక్షణ పొందడం. రాత్రిళ్ల నా అభిరుచికనుగుణంగా నాటకాలకు, రిహార్సిల్సుకు సినిమాలకు సైకిల్‌పై తిరగడం, అప్పుడప్పుడు దగ్గర్లో ఉన్న ఠాగూర్ లైబ్రరీకి వెళ్లి ఇష్టమైన పుస్తకాలు తెచ్చుకుని చదవడం దినచర్యగా ఉండేది.

లిషావుచీ 'మంచి కమ్యూనిస్టు ఎలా ఉండాలి?', లెనిన్ 'ఏం చేయాలి?' పుస్తకాలు నన్ను కమ్యూనిస్టుగా నిలబెట్టడానికి, మార్క్స్ జీవిత చరిత్ర, 1983 మార్క్స్ శతవర్ధంతి సందర్భంగా పత్రికల్లో వచ్చిన వ్యాసాలు, విన్న ఉపన్యాసాలు హోల్‌టైమర్‌గా రావడానికి పునాదులు వేశాయి.

అయితే... మిమ్మల్ని ఎక్కువగా ఇష్టపడి చదివించిన, స్ఫూర్తినిచ్చిన పుస్తకం ఏమిటి? అన్న ఇప్పటి ప్రజాశక్తి వారి ప్రశ్నకు ఆలోచించుకుంటే వచ్చిన సమాధానం రష్యన్ నవల "యమకూపం". రచయిత కూప్రిన్, అనువాదం రెంటాల గోపాలకృష్ణ. 325 పేజీల గ్రంథమిది.

అప్పుడు ఠాగూర్ లైబ్రరీలో లభించిన ఈ పుస్తకాన్ని చాలా ఆబగా చదివాను. నిద్ర పోదామన్నా నిద్ర పట్టేదికాదు. చదివిన పేజీలనే మళ్లీ మళ్లీ చదువుతూ, వెనక్కీ ముందుకూ సన్నివేశాల్లోకి వెళ్లి ఆలోచించుకుంటూ రాత్రుళ్లు చదివిన విషయం జ్ఞప్తికి వచ్చింది. దాదాపు 28 ఏళ్ల తర్వాత మరలా ఈ పుస్తకాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లైబ్రరీ నుండి తీసుకుని అంతే ఆసక్తిగా చదివాను. పుస్తకం జీర్ణావస్థలో ఉంది. ముందు, వెనుక పేజీలు చిరిగి పోయాయి.

సమాచారాన్ని వార్తగా, స్పష్టంగా, ఆకర్షణీయంగా మలచడం పాత్రికేయ శిక్షణ ద్వారా కొంత తెలుసుకున్నాను. సమాచారాన్ని మించిన వాస్తవ జీవన సౌందర్యం లేదా జీవన పతనం ఏదైనా సాహిత్యంలోకి రావడం కద్దు. రచయిత మనసులో సముద్ర కెరటాల్లా చెలరేగే భావాలు అక్షరబద్ధమవుతాయి. పాఠకుల హృదయంలో చొరబడి అనుభవంలోకి తెస్తాయి. కల్లోలాన్ని రేపుతాయి. సాహిత్యంలోని గొప్పదనమైన ఈ రుచిని అమితంగా ఈ పుస్తకం ద్వారా ఆస్వాదించాను.

కళ్లతో చూడలేని సువిశాల అందమైన ప్రపంచంలో సాహిత్యం ద్వారా విహరించవచ్చు. అదే సందర్భంలో కళ్లకు కన్పించని అధోలోకపు జీవుల కటిక చీకటినీ స్పృశించవచ్చు.

అరె... ఇక్కడ కూడా మనలాంటి మనుషులు ఉన్నారే. వారిని కూడా పట్టించుకోవడం మనిషి ధర్మం కదా. అసలు అలా పట్టించుకుంటున్నట్టు ఆలోచించడమే మనిషితనం కదా... లేదా అవేమీ పట్టనట్టు, చూసినా చూడనట్టు, తెలిసినా తెలియనట్టు నటిస్తూ ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు పారిపోవడం ఆత్మవంచన కాదా? భౌతిక ప్రపంచంలో పారిపోయినా, ఒంటరిగా పుస్తకం చదువుతున్నప్పుడు మన:సాక్షిముందు తనని తాను ప్రశ్నించుకునేలా శోధనకు తెరతీసింది ఈ

అప్పుడు ఠాగూర్ లైబ్రరీలో లభించిన ఈ పుస్తకాన్ని చాలా ఆబగా చదివాను. నిద్ర పోదామన్నా నిద్ర పట్టేదికాదు. చదివిన పేజీలనే మళ్లీ మళ్లీ చదువుతూ, వెనక్కీ ముందుకూ సన్నివేశాల్లోకి వెళ్లి ఆలోచించుకుంటూ రాత్రుళ్లు చదివిన విషయం జ్ఞప్తికి వచ్చింది. దాదాపు 28 ఏళ్ల తర్వాత మరలా ఈ పుస్తకాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లైబ్రరీ నుండి తీసుకుని అంతే ఆసక్తిగా చదివాను. పుస్తకం జీర్ణావస్థలో ఉంది. ముందు, వెనుక పేజీలు చిరిగి పోయాయి. సమాచారాన్ని వార్తగా, స్పష్టంగా, ఆకర్షణీయంగా మలచడం పాత్రికేయ శిక్షణ ద్వారా కొంత తెలుసుకున్నాను. సమాచారాన్ని మించిన వాస్తవ జీవన సౌందర్యం లేదా జీవన పతనం ఏదైనా సాహిత్యంలోకి రావడం కద్దు. రచయిత మనసులో సముద్ర కెరటాల్లా చెలరేగే భావాలు అక్షరబద్ధమవుతాయి. పాఠకుల హృదయంలో చొరబడి అనుభవంలోకి తెస్తాయి. కల్లోలాన్ని రేపుతాయి. సాహిత్యంలోని గొప్పదనమైన ఈ రుచిని అమితంగా ఈ పుస్తకం ద్వారా ఆస్వాదించాను. కళ్లతో చూడలేని సువిశాల అందమైన ప్రపంచంలో సాహిత్యం ద్వారా విహరించవచ్చు. అదే సందర్భంలో కళ్లకు కన్పించని అధోలోకపు జీవుల కటిక చీకటినీ స్పృశించవచ్చు.



పుస్తకం.

కొన్ని పుస్తకాలు కదిలించి, కవ్వించి, ఉత్సాహపరిచి, ఉగ్రరూతలూగించి, జ్ఞానబోధ చేసి ముందుకు నడిపిస్తే, మరికొన్ని పుస్తకాలు మనలోని రుగ్మతలను, మలినాలను, కపటత్వాన్ని వాస్తవ జీవిత ప్రాతిపదికగా క్షాళన చేస్తాయి. నీవు పశువు కాదు, మృగం కాదు, యంత్రం కాదు, మనిషివే అన్న సత్యాన్ని గుర్తు చేస్తాయి. శ్రామిక వర్గ నిజాయితీ తీగపై ఆత్మశుద్ధితో పట్టు జారిపోకుండా నడిపిస్తాయి. చైతన్య వంతమైన జీవనవిధానం అనికాకుండా జీవన విధానాన్నే చైతన్యవంతంగా అతి నిరాడంబరంగా మౌనంగా మార్చివేస్తాయి. మచ్చలేని స్వచ్ఛమైన శ్రామికవర్గ నిజాయితీలో లీనం అయ్యేటట్లు చేస్తాయి. ఏ వర్గం కోసం మనం పనిచేయాలనుకుంటున్నామో ఆ వర్గ జీవితాల్లోకి మనల్ని లాక్కుపోయి అరమరికలు లేకుండా వారితో కలిసిమెలిసి పనిచేసే శక్తినిస్తాయి. 'యమకూపం' రెండో కోవకు చెందుతుందనేది నా భావన.

ఈ నవల వర్గ, వర్ణ నిచ్చెన మెట్ల కింద అట్టడుగు మట్టి పొరల్లో క్షణక్షణం నలిగిపోతూ బలైపోతున్న పతితుల జీవితాన్ని కళ్లకు కడుతుంది. సామాజిక పరిణామంలో నీడలా వెంటవచ్చే ఓ కళంకమేనని హెచ్చరిస్తుంది. మనిషి తన మనుగడకు, తన భవిష్యత్తుకు తానే బాధ్యుడన్న సామాజిక రచన సూత్రాన్ని పదేపదే గుర్తు చేస్తుంది. ఈ అమానవీయ దుర్భరమైన పతితుల జీవనాన్ని విస్మరించి అభివృద్ధి పేరుతో ఎంత దూరం పోగలవు అని తాత్వికంగా ప్రశ్నిస్తుంది.

అంతకు ముందు నేను విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలో ఎం.ఎ. సోషల్ వర్క్ చదువుతున్నప్పుడు నా స్పెషలైజేషన్ క్రిమినాలజీ అండ్ కరెక్షనల్ ఎడ్మినిస్ట్రేషన్. పతితుల, ఖైదీల, నేరస్థుల దుర్భర జీవితాలను దగ్గరగా చూసే అవకాశం కలిగింది. లోకాస్ట్ ప్రాస్టిట్యూషన్ నడిచే రెడ్‌లైట్ ఏరియాల్లో (చావులుమదం, కొబ్బరితోట) సర్వే చేశాను. థియేటర్ థెరపీ కింద మెంటల్ హాస్పిటల్‌లోనూ, సెంట్రల్ జైలులోనూ, బోస్టల్ జైలులోనూ చాలామంది ఖైదీలతో నాటకాలు ఆడించాను. ఇలాంటి అనాథలు అంగవికలురు, పతితులు, బిచ్చగాండ్రు.... కొందరి దృష్టిలో వీరంతా సామాజిక పుండ్లు (ఊండ్స్ ఆఫ్ సొసైటీ). వీరితో కలిసి పనిచేస్తున్నప్పుడు వారికంటే నేను చాలా మెరుగైన వాణ్నికదా అనే భావన ఉండేది. ఈ పుస్తకం చదివాక ఇలాంటి వారితో, దిగువ తరగతి, వర్గాల వారితో ఇష్టపూర్వకంగా పనిచేసే ఉత్సాహం లభించింది. ఆ తర్వాత ఎంతగానో తోడ్పడింది. డీక్లాసిఫై, డీకాస్టిఫై అవడానికి సహకరించింది.

సోషల్ వర్క్‌లోనూ, థియేటర్‌లోనూ 'ఎంపథీ' (అనుభూతి) అనే సబ్జెక్టు ఉంది (ఫీల్ లైక్ ఎ క్లైయింట్, ఫీల్ లైక్ ఎ రోల్). నేను చూసిన జీవితాలను, వారి మనోభావాలను ప్రాంతాలు వేరైనా రచయిత ఎంత చక్కగా అక్షరబద్ధం చేశాడు అనే ఆశ్చర్యం కలిగేది. రచయిత–పాత్ర, పరకాయ ప్రవేశశక్తినే గాక రచయిత కర్తవ్యాన్ని కూడా నర్మగర్భంగా వివరిస్తాడు.

'యమా' అనే నగరంలో ఒక వ్యభిచార వాడ(కూపం) అది. రెండో శ్రేణి వ్యభిచార గృహంలో ప్లాటినోవ్ అనే రచయిత పలికే మాటలు ఇవి.

'చంటి పిల్లల్లో ఉన్న నిజాయితీ, నిష్కాపట్యం భూమిమీద మరెక్కడైనా ఉందీ...? అలానే వేశ్యలు కూడా. ఈ విషయంలో పసిపిల్లలకు, పడుపుకత్తెలకు తేడా ఏ మాత్రమూ లేదు. ఇద్దరూ ఒక్కటే. వీరి అబద్ధాలలో చక్కని నీతి, నిజాయితీ, అమాయకత్వం, అవ్యాజమైన ప్రేమ కనిపిస్తాయి. వీరి అబద్ధంలోనే నిజం ఉంది.

ఇహ మనం ఉన్నాం చూడండి. మన బతుకే అబద్ధం. నిత్యం అబద్ధాలతో ఒకర్నొకరు మోసగించుకుంటూ నీచంగా బతుకుతున్నాం. కృత్రిమంగా కుట్రలతో జీవిస్తున్నాం. ఇలా కుహనా మేధావులు, పాస్టర్లు, ఆదర్శవాదులు, కామ్రేడ్ల ముసుగులను ఎండగడతాడు. ఎవరిని వారికి నగ్నంగా చూపిస్తాడు.

"ఇప్పుడు కాకపోయినా త్వరలో ఒక గొప్ప రచయిత అవతరిస్తాడు. ఈ పతితుల జీవితం, వారి ఆత్మవేదన అతను అవగాహన చేసుకుంటాడు. వారిలో లీనమైపోతాడు. వారందరినీ మరణం లేని శాశ్వతమైన పాత్రలుగా చేసి ఉత్తమ కళా సృష్టి చేస్తాడు. ఇది నిజం. ఇది తప్పదు. ఆ కళా ఖండంలో మనమంతా భయంకర సత్యాన్ని దర్శిస్తాం"

సత్యాన్వేషణ దిశలో కళాకారుడు, రచయిత తనను తాను దహించుకుంటూ ముందుకు సాగాలనే కర్తవ్యాన్ని ఈ రూపంలో చేస్తాడు.

అయితే దోపిడీ విధానమే ఇలాంటి అసమాన ప్రపంచాన్ని యథాతథంగా ఉంచడానికి శతవిధాలా ప్రయత్నిస్తుందని, పైపెచ్చు ఈ ఊర్ధ్వ, అధోజగత్తుల వ్యత్యాసాన్ని ఆధునికత ముసుగులో తీవ్రతరం చేస్తుందని ఇంకా సూటిగా చెప్పాలంటే మానవ మాంసపు ముద్దల వ్యాపారానికి నాగరికత నగిషీలు చెక్కడానికి ప్రయత్నిస్తుందని నవల అప్పుడే రేఖామాత్రంగా దార్శనికతలో వివరిస్తుంది.

నిజమే అప్పట్లో పరిమితంగా ఉన్న వ్యభిచార వ్యాపారం ఇప్పుడు ప్రపంచీకరణ పేరుతో విశృంఖలమై విచ్చలవిడిగా సాగుతున్నది. పబ్‌లు, క్లబ్‌లు, బూతు సినిమాలు, సీడీలు, ఇంటర్నెట్‌లతో డేటింగులు, మేటింగులు అమ్మాయిల అక్రమ రవాణా అడ్డూ అదుపూ లేకుండా యథేచ్ఛగా సాగిపోతున్నాయి. మరోవైపు పతితులు, భ్రష్టులు, బాధా సర్పదష్టుల జాబితాలో ఎయిడ్స్ పేషెంట్స్ సంఖ్య పెరుగుతున్నది.

ఇంత భయంకరంగా విజృంభిస్తున్న సామాజిక రుగ్మత పట్ల ఉపేక్ష పనికిరాదని, సామాజిక ఉద్యమాలలో పనిచేసేవారు ఎలాంటి రుగ్మతలకూ గురికాకుండా దృఢచిత్తంతో ఎప్పటికప్పుడు తనను తాను శుద్ధిచేసుకుంటూ ముందుకు సాగాలన్న రచయిత సంకల్పం శిరోధార్యమే.

★



ఈ నవల వర్గ, వర్ణ నిచ్చెన మెట్ల కింద అట్టడుగు మట్టి పొరల్లో క్షణక్షణం నలిగిపోతూ బలైపోతున్న పతితుల జీవితాన్ని కళ్లకు కడుతుంది. సామాజిక పరిణామంలో నీడలా వెంటవచ్చే ఓ కళంకమేనని హెచ్చరిస్తుంది. మనిషి తన మనుగడకు, తన భవిష్యత్తుకు తానే బాధ్యుడన్న సామాజిక రచన సూత్రాన్ని పదేపదే గుర్తు చేస్తుంది. ఈ అమానవీయ దుర్భరమైన పతితుల జీవనాన్ని విస్మరించి అభివృద్ధి పేరుతో ఎంత దూరం పోగలవు అని తాత్వికంగా ప్రశ్నిస్తుంది.



ఎర్ర ద్రాక్ష ధర ఎక్కువే

భలే బాగున్నాయే బుల్లిటమాటాలు అనుకుంటున్నారా? అయితే మీరు పొరపాటుపడ్డట్టే. ఎందుకంటే అవి టమాటాలు కాదు. ద్రాక్ష పండ్లు. జపాన్‌లో ఎర్రటి ద్రాక్షపండ్లను పండించారు. ఇవి పింగ్‌పాంగ్ బాల్ కన్నా చిన్న సైజులో ఉన్నాయి. ఇవి ఆకర్షణీయంగా ఉండడమే కాక చాలా రుచిగా, తియ్యగా ఉంటాయి. మరి అంతకంటే ఎక్కువ రేటు కూడా ఉంటాయనుకోండి. ఒక్కో గుత్తి 910 డాలర్ల ధర పలికింది. ఈ మధ్య జపాన్ మార్కెట్‌లో వీటిని ప్రదర్శించారు. జపాన్‌లోని ఒక హోటల్ మేనేజర్ తమ అతిథులను సంతృప్తి పరచడానికి ఒక్కో ద్రాక్ష పండును 26 డాలర్లు పెట్టి 1 1/2 పౌండ్ల(700 గ్రాములు) రూబీ రోమన్ ద్రాక్ష గుత్తిని కొన్నాడు. "ఇంత ధర ఇంతకుముందెన్నడూ లేదు. ఇది రికార్డుస్థాయిలో ఉంది" అని స్థానిక వ్యవసాయ అధికారి హిరోఫుమి ఇసు అంటున్నారు. ఇక్కడ సంవత్సరంలో మొదటి కాపు పండ్లను కొనుక్కోవడాన్ని చాలా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారు.

అతిచిన్న గణతంత్ర దేశం

ప్రపంచంలోనే అతి చిన్న గణతంత్ర రాజ్యం కెవిన్ మొలోసియా. దీన్ని కెవిన్ బాగ్ అనే పెద్దమనిషి 1990వ సంవత్సరంలో కనుగొన్నాడు. 1977వ సంవత్సరం నుంచి దీని కోసం అన్వేషణ ప్రారంభిస్తే అప్పటికి ఫలించింది మరి. దాని ప్రధాన కార్యాలయం నెవడాలోని దెయ్‌తాన్ దగ్గర ఉంది. అక్కడే బాగ్ ఇల్లు కూడా వుంది. దక్షిణ కాలిఫోర్నియా, పెన్సిల్వేనియాలలో లాగానే ఆ ఇంటికి వెనుక పెరడు, ముందు తోట ఉన్నాయి. మొలోసియా అనే పేరు స్పానిష్ పదం 'మొర్రో' నుంచి పుట్టింది. మొర్రో అంటే చిన్న రాతి గుట్ట. మొలోసియాలోని అప్పటి గ్రీకు గిరిజనులు వైవిధ్యంగా ఉండేవారు. మొలోసియాకు అంతరిక్ష ప్రోగ్రాం కూడా ఉంది. అంతేకాదు కెమెరాలు అంతర్గతంగా ఉన్న టెలిస్కోపులు ఇక్కడ అమ్ముతారు. దీనికి ప్రత్యేక పోస్టల్ సర్వీసు ఉంది. పోకర్ అనే లోహంతో వీళ్ల కరెన్సీని తయారుచేస్తారు. ఇక్కడ చూడాల్సినవి చాలా ఉన్నాయి. చిన్నదే కదా. టప్‌మని వెళ్లిపోదామనుకుంటే కుదర్దు. దీన్ని సందర్శించాలంటే మాత్రం పాస్‌పోర్టు సంపాదించాల్సిందే.



తెలుసా!

పొడవాటి కుక్క

అమెరికాలోని ఒక కుక్క ప్రపంచంలోనే అతిపొడవైన కుక్కగా గిన్నిస్ రికార్డుకెక్కబోతోంది! ముక్కు నుంచి తోక వరకూ దాని పొడవు ఏడడుగులు ఉంటుంది. దాని ఎత్తు మాత్రం మూడడుగులు. పేరు బూమర్. దాని వయసు మూడు సంవత్సరాలు. అది సింకులో నీళ్లు తాగేప్పుడు దాని నాలుగు పాదాలు నేలపైనే ఉంటాయి. అంత ఎత్తు ఉన్నప్పుడు కాళ్లు పైకెత్తాల్సిన పని ఏముంటుంది! కారు కిటికీలోనుంచి తల లోపలికి పెడితే అది డ్రైవర్ తల వరకూ ఉంటుందట. దాని బరువు 180 పౌండ్లు. ఇంట్లో అటూ ఇటూ తిరుగుతోంటే దాని తోక అన్ని వస్తువులకు తగులుతూ ఉంటుంది. అంటే దానికి ఒక ప్రత్యేక గది ఉండాలేమో! ఒక శునకానికి ఇన్ని ప్రత్యేకతలుండడం విశేషమేకదా. ఇంతేనా! బూమర్ వారి ఆహారపు అలవాట్లు చదివితే దంగైపోవాల్సిందే. 20 పౌండ్ల ఆహారాన్ని రెండు వారాల్లో ఊదేస్తుంది. అందుకే దాని యజమానురాలు మాత్రం బూమర్ పేరును గిన్నిస్ రికార్డులోకెక్కించడానికి ఆలోచిస్తున్నారు. దాని కొలతల వివరాలను గిన్నిస్ అధికారులకు త్వరలో అందించనున్నారు.



భలే తాతయ్య

చూశారుగా! ఇలా చేతుల మీద కూర్చుని ఎదురుగా నేలమీదున్న కాగితాన్ని నోటితో తియ్యగలరా! అసాధ్యమా! అయితే మీరు ఓడిపోయినట్టే. ఎందుకంటే ఈ తొంభైఒక్కేళ్ల తాత అది సుసాధ్యమే అంటున్నాడు. అనడమేకాదు. తీసి చూపించాడు కూడా. ఈ పని చేయాలంటే దీర్ఘకాల సాధన వుండాలి. అది తాత దగ్గర పుష్కలంగా వుంది. తనకు 27 సంవత్సరాల వయసప్పటి నుంచి ఆయన అసాధారణమైన వ్యాయామం చేస్తూనే వున్నాడు. అందుకే ఈ వయసులో కూడా మనమంతా నోరు తెరుచుకుని చూసేటటువంటి వ్యాయామాన్ని అత్యంత సునాయాసంగా చేసేస్తున్నాడు. అందుకే అంటారు పెద్దలు 'సాధనమున సమకూరు ధరలోన' అని.



వెజిటబుల్ గులాబ్‌జామ్

కావలసిన పదార్థాలు

బంగాళాదుంపలు - అరకిలో
క్యారెట్ - 100 గ్రాములు
బీట్‌రూట్ - 50 గ్రాములు, శనగపిండి - 50 గ్రాములు
కార్న్‌ఫ్లోర్ - 50 గ్రాములు, చెక్కెర - 1టీస్పూన్
టమాటాలు - అరకిలో
నూనె - వేయించటానికి సరిపడినంత
కారం - 1టీస్పూన్, మసాలా ముద్దకు
ఉల్లిపాయ - 1, కారం - 1 టీస్పూన్
వెల్లుల్లి - సగంపాయ, అల్లం - చిన్నముక్క
పచ్చిమిర్చి - 2, లవంగాలు - 6
దాల్చిన చెక్క - చిన్నముక్క,
గసగసాలు - 1 టీస్పూన్
గరం మసాలా - 2 టీస్పూన్లు
ఉప్పు - తగినంత

తయారుచేసే విధానం

బంగాళ దుంపలు, క్యారెట్, బీట్‌రూట్ వుడికించుకుని నీటిని పూర్తిగా తీసేసి గ్రైండ్ చేసుకోవాలి. దానిలో కార్న్‌ఫ్లోర్, శనగపిండి, మసాలాముద్ద, కొంచెం కారం, ఉప్పు వేసి కలిపి చిన్న చిన్న ముద్దలు చేసుకోవాలి. వాటిని నూనెలో సన్నని సెగమీద వేయించాలి. టమాటాలను ముక్కలుగా కోసి గిన్నెలో వేసి మెత్తగా వుడికించి పిప్పి అంతా పోయేట్టుగా వడపోసుకోవాలి. దీంట్లో ఒక గ్లాసు నీరు పోసి మిగిలిన మసాలా ముద్దకూడా వేసి కొద్దిగా ఉప్పు, ఒక స్పూను పంచదార వేసి ఐదు నిమిషాలు మరిగించాలి. ఇది కొద్ది నీరుగానే వుండాలి.





మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ

కావలసిన పదార్థాలు

క్యారెట్ ముక్కలు - 1కప్పు, బీట్‌రూట్ ముక్కలు - అరకప్పు
తోటకూర - 1కప్పు, పచ్చి బఠాణీ - 1కప్పు
కాలీఫ్లవర్ - 1కప్పు, మెంతికూర - 1కప్పు
ఉడకబెట్టిన బంగాళదుంపలు - 1కప్పు
బీన్స్ - 1కప్పు, టమాటా ముక్కలు - 1కప్పు
గరం మసాలా - 1టీస్పూను, గ్రీన్ మసాలా- 3టీస్పూన్లు
కారం - 2టీస్పూన్లు, పసుపు - 1టీస్పూను
పచ్చిమిర్చి -2, ఉల్లిముక్కలు - 1 కప్పు
నూనె - 6టీస్పూన్లు, ఉప్పు - తగినంత

గ్రీన్ మసాలా తయారీకి

గసగసాలు - 1 టీస్పూన్
పచ్చిమిర్చి -2
దనియాల పొడి - 1టీ స్పూను
అల్లం - అంగుళం ముక్క
కొబ్బరి - చిన్న ముక్క
పాలకూర - 1కట్ట

తయారుచేసే విధానం

కుక్కర్‌లో నూనె వేసి కాగాక అందులో ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. తర్వాత గ్రీన్ మసాలా ముద్ద వేసి వేగాక అన్ని రకాల కూరగాయల ముక్కలూ వేయాలి. అందులోనే కారం, ఉప్పు, పసుపు, గరం మసాలా వేసి కలపాలి. తర్వాత 1 కప్పు నీళ్లు పోసి కుక్కర్ మూత పెట్టి 2 విజిల్స్ వచ్చేవరకు ఉడికించాలి. అంతే మిక్స్‌డ్ వెజిటబుల్ కూర రెడీ.

మునగాకు ఎగ్

కావలసిన పదార్థాలు

మునగాకు - 2 కప్పులు
కోడిగుడ్డు -1
ఉల్లిపాయలు - 2
పచ్చిమిర్చి -2
పసుపు - 1 టీస్పూను
కారం - అర స్పూను
నూనె - 4 స్పూన్లు
ఉప్పు - తగినంత

తయారుచేసే విధానం

బాణలిలో నూనెవేసి ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. వేగాక అందులో పసుపు, ఉప్పు, కారం, మునగాకు వేసి కలియబెట్టి కోడిగుడ్డు కొట్టి అందులోవేసి బాగా కలియబెట్టాలి.

పొన్నగంటి ఆకు క్యారెట్ ఫ్రై

కావలసిన పదార్థాలు

పొన్నగంటి ఆకు - 1 కప్పు
క్యారెట్ కోరు - అరకప్పు
ఎండుమిర్చి - 2
కరివేపాకు - 2రెమ్మలు
వెల్లుల్లి - 4రెబ్బలు
పుట్నాలపప్పుపొడి - 2స్పూన్లు
(పుట్నాల పప్పు, జీలకర్ర, కారం లేదా ఎండుమిర్చి వేయించి వెల్లుల్లి వేసి పొడి చేయాలి)
నూనె - 4 స్పూన్లు
పసుపు -1టీస్పూను

తయారు చేసే విధానం

బాణలిలో నూనె పోసి కాగాక అందులో ఎండుమిర్చి వేసి పొన్నగంటి ఆకు వేయించాలి. ఆ ఆకు కొంచెం వేగాక క్యారెట్ తురుము వేసి వేయించాలి. క్యారెట్ మగ్గేటప్పుడు ఉప్పు కలపాలి. దింపేముందు శనగపొడిని వేసి బాగా కలపాలి. ★

కొత్త పుస్తకాలు

అనువాద ప్రక్రియ లోతుపాతులు

అనువాదాలు మానవ నాగరికత విజ్ఞానాల వ్యాప్తిలో కీలక పాత్ర వహించాయి. ప్రపంచం కుగ్రామంగా మారిపోయిందన్న మాటలు వినిపిస్తున్న నేటి కాలంలో ఆ ప్రాధాన్యత ఇంకా పెరుగుతున్నదే గాని తగ్గడం లేదు. అవసరాలతో పోలిస్తే అనువాద విద్య విస్తరణ తగినంతగా లేదు. తెలుగులో ఒకప్పుడు ఇబ్బడి ముబ్బడిగా సాగిన అనువాద ప్రక్రియ ఇప్పుడు కొంత నత్త నడక నడుస్తున్నది. వృత్తి పరంగా పుంఖానుపుంఖంగా అనువాదాలు చేసే రచయితలు ఇప్పుడు చాలా తక్కువగానే కనిపిస్తున్నారు. మీడియా విస్తరణ జరిగినంతగా ఇంగ్లీషులోంచి తెలుగులోకి చక్కగా తర్జుమా చేయగల వారు దొరకడం లేదు. తెలుగుకన్నా ఇంగ్లీషు చదవడమే ఎక్కువవుతున్న ఈ కాలంలో ఇది ఆశ్చర్యకరంగా కనిపించవచ్చు గాని కాదనలేని సత్యం.

రచన, అనువాదం, విమర్శ మూడింటా అందె వేసిన చేయి అనదగిన ఆర్వీఆర్(ఆర్ వెంకటేశ్వరరావు) నూటయాభయ్యవ పుస్తకం "అనువాదాలు". ఆవిష్కరణలు, అవస్థలు అన్న ఉపశీర్షిక కూడా కలిగిన ఈ పుస్తకం నిజంగానే అనువాద ప్రక్రియలో సమస్యల విచారణ కన్నా చరిత్రను ఎక్కువగా తెలియజేస్తుంది. విజ్ఞాన సర్వస్వం లాటి ఆర్వీఆర్ భారతీయ సారస్వతంలో అనువాద ప్రక్రియ విశిష్ట స్థానాన్ని విభిన్నంగా విశ్లేషించారు. మొదటి అధ్యాయంలో అసలు భాషల ఆవిర్భావ వికాసాలను శాస్త్రీయంగా తెలియపర్చే ప్రయత్నం చేశారు.అన్ని దేశాల మతాల ప్రాచీన గ్రంథాలలో భాషకు, వాక్యానికి వున్న గొప్ప స్థానాన్ని సోదాహరణంగా చెప్పడమే కాక ఆధిపత్యానికి సాధనంగా భాష ఎలా ఉపయోగపడేది నిరూపించారు. ఆ పైన భాషల మధ్య తేడాలకూ వైవిధ్యానికి కారణాలేమిటో వివరించారు. భాష భావ వ్యక్తీకరణే కాదని, ఆ భాషా ప్రజల నాగరిక సాంస్కృతిక వారసత్వాన్ని పొదువుకుని వుంటుందని వివరించారు. 'అనువాదాల తీగ' అన్న మూడవ అధ్యాయంలో సంస్కృతం నుంచి భారతీయ భాషల్లోకి జరిగిన అనువాదాల పూర్వాపరాలు, మొగలాయి తదితర పాలకుల కాలపు సంగతులు తెలిపారు. తర్వాత సాంస్కృతిక ఆధిపత్యంలో 'అనువాదం' అన్న అధ్యాయంలో అనువాదాలు వలస వాద యుగంలో సామ్రాజ్యవాద సేవకు ఎలా ఉపయోగపడ్డాయనేది? తెలుగు వారి ఉదాహరణలతో సహా పేర్కొన్నారు.



అనువాదాలు
ఆవిష్కరణలు - అవస్థలు
ఆర్వియార్
వెల- 80/-,
ప్రతులకు :
విశాలాంధ్ర అన్ని పుస్తక కేంద్రాల్లోను.

అనువాదం అంటే ఏమిటో సిద్ధాంతాలు, సూత్రీకరణలు' అన్న మరో అధ్యాయంలో ఇచ్చారు. ఇందులో ముఖ్యమైన కొన్ని అంశాలున్నాయి. తర్వాతి అధ్యాయాల్లో సాహిత్యపరమైన అనువాదాల సమస్యలు, అందులో దొర్లిన కొన్ని అపశ్రుతులు పొందుపర్చారు. చరిత్రతో పాటు మారే పదాల అర్థాలను సరిగ్గా స్వీకరించక పోవడం వల్ల కలిగే సమస్యలను కూడా తెలిపారు. యాజమాన్యం అంటే వేద కాలంలో యజ్ఞం చేయించినవాడు అని అర్థం వుంటే ఇప్పుడు మారిపోయింది. పురం అన్న మాటకు కూడా అప్పటి అర్థం వేరు. ఇప్పుడు వేరు. భారతీయ ఇతిహాసాలు పురాణాల అనుసరణలలో గాని అలాగే బైబిల్ విషయంలో గాని అనువాదాలకు సంబంధించి తలెత్తిన అపవాదాలను తర్వాతి మార్పులను రేఖామాత్రంగా తెలిపారు.

'అనువాదంలో అవస్థలు' అన్న అధ్యాయంలో ఆర్వీఆర్ తెలుగు ఇంగ్లీషు భాషల్లో వాక్య నిర్మాణం వ్యాకరణ సూత్రాల తేడాల వల్ల వ్యవహార భేదాల వల్ల అనువాదంలో ఉత్పన్నమయ్యే సమస్యలు ప్రస్తావించారు. యాక్టివ్ వాయిస్, పాసివ్ వాయిస్ వంటి వాటివల్ల కలిగే ఈ సమస్యలు తరచూ మాట్లాడుకునేవే గాని వాటిని మరింత లోతుగా తడిమే ప్రయత్నం చేశారు. దేశాల చరిత్ర సంస్కృతి భిన్నంగా వుండటం వల్ల సమానార్థక పదాలు వుండక తలెత్తే సమస్యలు – గుడ్ మార్నింగ్, థాంక్స్, జెంటిల్ మెన్, డేటింగ్ వంటి వాటిని... అలాగే ఫేట్ వంటి వాటిని కూడా పరిశీలించారు. అలాగే పేర్ల ఉచ్చారణలోనూ సమస్యలు. ఇక 'అనువాద రమ్యత' అన్న భాగంలో కమ్యూనిస్టు ప్రణాళిక మూడు అనువాదాలను తీసుకుని వాటిలో వైవిధ్యాన్ని లోపాలోపాలను విశ్లేషించారు. చివరలో జాతీయాలు సామెతలకు సమానార్థకాల పట్టిక ఇచ్చారు. వీటన్నిటితో ఈ పుస్తకం అనువాద ప్రక్రియ చరిత్రను తెలుసుకోవడానికి ఎక్కువగా ఉపయోగపడుతుంది. విస్తృతాంశాలను తెలుసుకున్న సంతృప్తి కూడా కలుగుతుంది. అయితే రోజు వారిగా పత్రికలు పుస్తకాలు లేదా వృత్తి ఉద్యోగాలలో అనువాదాలు చేయడానికి అవసరమైన మెళకువలు లేకపోవడం ఇందులో పెద్ద లోపం. రచయిత ప్రణాళిక అది కాదు గనక అందుకు తప్పు పట్టలేము.

- తెలకపల్లి రవి



మహోత్థానం
కూర హనుమయ్య
వెల : 30/-, పేజీలు : 105,
ప్రతులకు : జాతీయ సాహిత్య పరిషత్
పాలమూరు శాఖ
కూర హనుమయ్య
కోస్గి, మహబూబ్ నగర్.

బతుకు తొవ్వ
వేముల ప్రభాకర్
వెల : 50/-, పేజీలు : 44,
ప్రతులకు : వేముల రోహిత్
ప్లాట్ నెం.502, ప్రగతి రెసిడెన్సి,
వీధి నెం.9, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్.

మహాకవి 'మరో' ప్రస్థానం

శ్రీశ్రీ మరో ప్రస్థానం
కూర్పు : చలసాని ప్రసాద్
వెల- 60/-, ప్రతులకు :
విశాలాంధ్ర అన్ని పుస్తక కేంద్రాల్లోను.

మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానంతో ఆగిపోయాడని చాలా మంది అంటుంటారు. కాదు మరో ప్రస్థానం అందుకు కొనసాగింపు ఇది అని మరికొందరంటుంటారు. శ్రీశ్రీయే ఈ భావాన్ని పరోక్షంగా బలపర్చే వ్యాఖ్యలు చేశాడు. వాస్తవానికి ఈ రెంటి మధ్యనా చాలా కాల వ్యవధి వుంది. చాలా పరిణామాలున్నాయి. రచనలూ వున్నాయి. శ్రీశ్రీ కమ్యూనిస్టులతో కలసి నడిచిన కథ వుంది. కథనం వుంది. కనక దీన్ని దాని కొనసాగింపే అనడం గాని రెండింటినీ ఒకే స్థాయిలో చూడటం గాని పాక్షిక సత్యాలే. మహాప్రస్థానం తెలుగు సాహిత్య సామాజిక చరిత్రో భాగం. మరో ప్రస్థానం శ్రీశ్రీ పరిణామ చరిత్రలో భాగం. ఇందులోనూ మహాకవి కలం పదును చూపే పలు కవితలున్న మాట నిజమే కాని వాటికి మహాప్రస్థానం నాటి యుగ ప్రాధాన్యత వుంటుందా అనేది ప్రశ్న. మరో ప్రస్థానం అన్న పేరిట 1973లో రాసిన తొలి కవితలోనే ఈ పరిమితులు మనకు కనిపిస్తాయి. కాని మహాప్రస్థానంలో విప్లవాన్ని ఆహ్వానించిన శ్రీశ్రీ మరో ప్రస్థానంలో విప్లవాన్ని రికార్డు చేశాడని దీనికి ముందు మాట రాసిన చలసాని ప్రసాద్ పేర్కొన్నారు.దీనిపై ఇప్పుడు పెద్ద చర్చ అప్రస్తుతం.

మరో ప్రస్థానం ప్రధానంగా డెబ్బయ్యవ దశకంలో శ్రీశ్రీ వివిధ సందర్భాలలో రాసిన కవితల సంకలనం. 'ఊగరా ఊగరా ఉరికొయ్య నందుకొని బాగ వూగరా' అన్న కవిత బహుశా వీటన్నిటిలోనూ శక్తివంతమైంది. గాంధీజీ శతజయంతికి ఆయన సైద్ధాంతిక ద్వంద్వత్వాన్ని పేర్కొంటూ రాసిన 'ఓ మహాత్మా ఓ మహర్షీ' అన్న కవిత కూడా చాలా బలమైంది. వివిధ ఉగాదుల సందర్భాలలో రాసిన వైవిధ్య భరితమైన కవితలూ వున్నాయి. ఇక చారుమజుందార్, తరిమెల నాగిరెడ్డి, వెంపటాపు సత్యనారాయణ, భూమయ్య కిష్టాగౌడ్ వంటి వారికి జోహారులర్పిస్తూ రాసిన కవితల్లోనూ ఆయన భాషా పటిమ, భావ బలం గోచరిస్తాయి. నాగిరెడ్డిని కోహినూరు వజ్రమని, చారుశీలి అని, భూమ్యాకాశాలు అని ఇలా వారి పేర్లనూ తీర్లనూ సహజంగా కలిపేసి అమితమైన గౌరవంతో రాస్తాడు. యువతను కమ్యూనిజంవైపు కదలమంటూ రాసిన కవితలు మరికొన్ని. 1974లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావును ఎగతాళి చేస్తూ రాసిన కవిత మరొకటి. నెరూడా, చేగువేరా వంటి వారి కవితలకు అనువాదాల విభాగం కూడా ఇందులో వుంది. ఈ విభాగంలో ఆఖరి కవిత 'విరాజకీయ మేధావులారా' అన్నది డొటిరినీ కాస్టిల్లోకు అనువాదం.రాజకీయాలు వద్దనే పండితమ్మన్యులను సామాన్య జనం నిలదీసి ప్రశ్నించే రోజు వస్తుందని హెచ్చరిస్తుంది. ఇందుకు భిన్నమైన ప్రజా చైతన్య పంథా శ్రీశ్రీదని మరో ప్రస్థానం నిరూపిస్తుంది. అయితే దాన్ని మహాప్రస్థానం పక్కన కూచోబెట్టాలన్న తాపత్రయం చరిత్ర పరీక్షకు నిలిచేది కాదు. ఇది మూడవ ముద్రణ. దీన్ని శ్రీశ్రీ చెరబండరాజుకు అంకితమిచ్చాడు. శ్రీశ్రీ శత జయంతి సందర్భంలో ఇది మరో మంచి కానుక.

- తెర

జనజీవన అధ్యయనమే 'రంగుల చీకటి'

దైనందిన జీవితంలో దాష్టికంగా ఎగబడుతున్న దౌష్ట్యం వికృత రూపాలను అన్ని కోణాల్లోనూ ఆవిష్కరింపచేసి ఆలోచింప చేసేదే కవిత్వం. ఏ సాహిత్యమైనా సమస్యలకు కచ్చితమైన పరిష్కారమార్గం చూపెడుతుందనుకోవడం పొరపాటు. జీవితాలను, వైరుధ్యాలను ఎత్తి చూపడమే సాహిత్య ప్రయోజనం. అటువంటి సాహిత్యాన్ని సృజించడంలో అడిగోపుల కృషి అభినందనీయం... సమాజంలో కలుక్కుమనే విధ్వంసక కంటకాలను కడతేర్చి, పండంటి జీవితాన్ని అందరికీ అందించాలనేది వీరి కవితా లక్ష్యం. అందుకే "రంగుల చీకటి"లోని పొంగులను అందరికీ అర్థమయ్యేరీతిలో అడిగోపుల వెంకటరత్నం ఆరవోశారు. వీరు ఇప్పటికే పదహారు కవితా సంపుటాలను, "పురోగతి అంచున" అనే కథాసంపుటిని వెలువరించారు. మార్క్సిజం భావాలను మనసంతా నింపుకొని, దోపిడీ మార్మికతను బట్టబయలు చేయాలనే నిర్మోమాటం వీరి కవిత్వావేశంలో ధ్రుతై సాగుతుంది. ఇందులో మొత్తం 49 కవితలున్నాయి. ఊహలులేని మానవజీవితం శూన్యం. ఊహల ఊయల్లో ప్రపంచం ఊగుతుంటుంది. "ఊహలు దిద్దేరూపం" అనే కవితలో ఊహలు మానవాభివృద్ధిని ఏ విధంగా పెంచుతాయో, మానవహననాన్ని కూడా ఆ విధంగా సృష్టిస్తాయి. "ఊహలు రవివర్మ చిత్రాలు, ఊహలు జక్కన్న శిల్పాలు, ఊహలు పందేలు, ద్వేషాలు, కోపాగ్నులు, యుద్ధాలు ఊహలు రచనలు, పరిశోధనలు అంటారు. "అనాదిగా అమృతం" అనే కవితలో "అమృతం ఎప్పుడూ దేవతలకే/మథనం ఎప్పుడూ మానవులదే"/ అంటూ నేడు వెర్రితలలేస్తున్న దుర్మార్గాన్ని గురించి "ండు సంధ్యలమధ్య/ కత్తులు తుపాకులు/బాంబులు గ్రెనేడ్లు గూడుకడతాయి/ అమానుషం మానుషంపై స్వారీ చేస్తుంది..../ పండిన బతుకులు ఖండించడం/ రక్తక్షేత్రంలో స్నానించటం/ మానవ హక్కుయి కూర్చుంటుంది" అంటారు. "కలవారి చేతికంకణం" అనే కవితలో "వేలవేల ఎకరాల బీళ్ళకు/ ఒక్కడి బాహువులు కంచెలై కాపలాలు... పుట్టెడుపండించే కర్షకులు/ చారెడు నేలకై ఎత్తినచేతులు/ దించకనే అర్జీల అర్థింపులు/ ప్రభుత్వం కలవారి చేతి కంకణం" అంటూ ప్రభుత్వ వైఖరిని దుయ్యబడతాడీ కవి. బడా పెట్టుబడిదారీ దేశమైన అమెరికా ఏ విధంగా ప్రపంచ ఆధిపత్యాన్ని హస్తగతం చేసుకుంటుందో, దాని మోజులోపడి బడుగు, బలహీన దేశాలు పాదాక్రాంతమవుతున్నాయో, మనదేశంలోని యువతలో అమెరికా "మ్యానియా" ఏ విధమైన విపత్కర పరిస్థితులకు ఆలవాలమవుతుందో ఈ కవితలో "ఐదు ఖండాల్లో ఎన్ని దేశాలుంటేనేం/ అన్ని గమనాల గమ్యం అమెరికాయే/.. ప్రయాణం ఏదైతేనేం పయనం పశ్చిమానికే!" అంటూ సమస్యలను పట్టించుకోకుండా అమెరికా వీసాకోసం దేవుళ్ళకు మొక్కేతీరు వ్యంగ్యంగా వర్ణిస్తాడు కవి. "మౌన దుందుభి" కవిత కంటతడిబెట్టించే కవిత. దళారిని నమ్మి దుబాయ్‌కి వెళ్ళిన వాడు పడే కష్టాలను, కార్చే కన్నీరును అక్షరబద్ధం చేసి దళారీల మోసాన్ని నమ్మివెళ్ళిన వారి బతుకులోని దీనావస్థను కళ్ళకు కట్టించాడు కవి. "నా అక్షరాలు అమృతం తాగలేదు/ బంగారు తొడుగులు కప్పుకోలేదు/... సామాన్యులనోట పలవరిస్తాయి/ సమూహాల్ని కూడగడతాయి/...కొల్లగొట్టిన ఆస్తితో/ కులుకులు సాగవని హెచ్చరిస్తాయి.../ నా అక్షరాలు శాంతి దూతలు/ నా అక్షరాలు క్రాంతి ప్రదాతలు" అంటూ ఏ విధంగా తన కవిత్వం ప్రజల పక్షాన నిలిచేవిధం", "క్రాంతిప్రదాతలు" కవితలో కవిత్వ లక్ష్యం చెప్పారు కవి. ఈ సంపుటిలోని అన్ని కవితలూ హృదయాన్ని కదిలించేవే! ఉద్యమాలకు ఊపిరిలూదేవే! ఇది పాఠకులను నిద్రపుచ్చే కవిత్వం కాదు, పొద్దుపోని కవిత్వమూ కాదు, తనను తాను నిర్మించు కొంటూ సమాజాన్ని చక్కగా నిర్మించాలనే తాత్వికత ఎరిగిన కవిత్వం. వీరి కలంనుండి మరెన్నో కవితా సంపుటాలు జాలువారాలి.

రంగుల చీకటి (కవితా సంపుటి),
రచయిత - అడిగోపుల వెంకటరత్నమ్,
వెల- 50/-,
పుస్తకం దొరుకుచోటు :
ప్రజాశక్తి, విశాలాంధ్ర అన్ని పుస్తక కేంద్రాల్లోను.

- కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి

ఆరోగ్యం



సీజన్ మారినప్పుడల్లా కొన్ని రకాల జబ్బులు దాడి చేస్తుంటాయి. ఆ సమయాల్లో తగు ముందు జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బంది పడాల్సి వస్తుంది. కుటుంబంలో ఒకరికి జబ్బు చేసినా ఆ ప్రభావం అందరిమీదా ఏదో ఒక రూపంలో ఉంటుంది. చిన్నారుల విషయంలో అయితే మరీనూ! మరి ఈ సీజన్లో ఎలాంటి జబ్బులొచ్చే అవకాశం ఉంది? వాటి లక్షణాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? అనే విషయాలు తెలుసుకుందాం.

పిల్లలకు వచ్చే సీజనల్ వ్యాధులు - జాగ్రత్తలు

ఈ సీజన్‌లో పిల్లలను ముఖ్యంగా దోమకాటు నుంచి కాపాడుకోవాలి. ఈ దోమకాటు వల్ల పిల్లలకు ముఖ్యంగా మలేరియా, డెంగ్యూజ్వరం, చికున్‌గున్యా జ్వరం లాంటివి వచ్చే ఆవకాశం ఉంది.

మలేరియా

జ్వరం వదిలి వదిలి రావడం జరుగుతుంది. బిడ్డ నీరసంగా ఉంటుంది. ఈ జ్వరానికి సరైన సమయంలో వైద్యం జరగకపోతే క్రమేణా బిడ్డకు రక్తహీనత, పచ్చకామెర్లు మొదలవుతాయి. వాంతులు కూడా అవుతూ ఉంటాయి. ఆహారం తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ ఉంటారు.

డెంగ్యూ జ్వరం

పిల్లలలో ఈ వ్యాధి లక్షణాలు చాలా రకాలుగా ఉంటాయి. ఈ వ్యాధి ముఖ్యంగా ఉదయం పూట సంచరించే ఈడెస్ దోమకాటు వల్ల వస్తుంది. పిల్లలకు విపరీతమైన జ్వరం వస్తుంది. ఎర్రటి దద్దుర్లు వస్తాయి. క్రమేణా వాపులు మొదలవుతాయి. కొంతమందికి కడుపునొప్పి కూడా ఉంటుంది. ఈ వ్యాధి డెంగ్యూజ్వరం, డెంగ్యూ హెమరేజిక్ సిండ్రోమ్, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అని మూడు రకాలుగా ఉంటుంది. శరీరంలో ప్లేట్‌లెట్స్ అనే కణాలు వేగంగా తగ్గుతూ ఉంటాయి. వైద్యుల సలహా మేరకు పేషెంటుకు పూర్తి వైద్యం చేయించాల్సి ఉంటుంది.

డా॥ పి. శ్రీకాంత్ రెడ్డి
యం.బి.బి.యస్. డి.సి.హెచ్
పిల్లల వైద్యులు,
శ్రీనివాసా చిల్డ్రన్స్ హాస్పటల్,
అనంతపురం.
ఫోన్. నెం. 9989465577.

చికున్‌గున్యా

ఈ జబ్బులో పిల్లలకు జ్వరంతోపాటు ఒళ్లు నొప్పులు ఉంటాయి. వారిని ఎత్తుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఎక్కువగా ఏడుస్తూ ఉంటారు. ఆహారం సరిగా తీసుకోకుండా ఏడుస్తారు. పిల్లలను దోమకాటునుంచి కాపాడుకోవాలి.

జాగ్రత్తలు

పై వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవడానికి దోమలబారిన పడకుండా చూసుకోవాలి. దోమతెరలు వాడడం చాలా ముఖ్యం. ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ముఖ్యంగా పాత సామాన్లు, టైర్ల లోపల, పూల కుండీలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పిల్లలకు శరీరాన్ని పూర్తిగా కప్పిఉంచే బట్టలు వేయాలి.

కలుషిత నీటి వల్ల వ్యాపించే కలరా, టైఫాయిడ్, పచ్చ కామెర్లు లాంటి వ్యాధులు కూడా ఈ సీజన్‌లో సహజంగా ఎక్కువగా వస్తూ ఉంటాయి.

కలరా /విరేచనాలు

ఈ వ్యాధి వల్ల పిల్లలకు వాంతులు, విరేచనాలు చాలా ఎక్కువగా అవుతాయి. పిల్లలకు కాచి చల్లార్చిన నీటిలో ఓఆర్ఎస్ కలిపి తాగిస్తుండాలి. మజ్జిగ, గంజి, టెంకాయనీళ్ళు లాంటి ద్రవాలు బాగా తాపాలి. పిల్లలను నీరసపడకుండా చూసుకుంటూ, డాక్టర్ గారి వైద్యం పాటించాలి.

టైఫాయిడ్ జ్వరం

పిల్లలకు జ్వరంతో పాటు నీరసం చాలా ఎక్కువగా ఉంటుంది. ఆకలి మందగిస్తుంది.

పచ్చకామెర్లు

పిల్లలకు జ్వరం, వాంతులు, ఆకలి మందగిస్తాయి.

ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే దగ్గు, జలుబు వంటివి పిల్లలకు చాలా ప్రమాదకరమైన న్యుమోనియాగా మారే అవకాశం ఉంటుంది. కాబట్టి దగ్గు, జలుబుకు వైద్యం తీసుకోవాలి. ప్రస్తుతం అన్ని రకాల వ్యాధులకూ సంబంధించిన టీకాలు అందుబాటులో ఉన్నాయి.

★

నవ్వుల్ - పువ్వుల్

పై కొచ్చాడా!!

రాఘవయ్య : మీరు రిటైర్ అయ్యారు కదా? పిల్లలేమైనా.. పైకొచ్చారా?
జానకీరామయ్య : ఆ... మొన్న పెద్దవాడు కొట్టడానికి పైకొచ్చాడు. నిన్న చిన్నవాడు కూడా పెద్దవాడిలానే వచ్చాడు.

వంకర!

అధికారి : అవయవాలన్నీ బాగానే ఉన్నాయికదా, మరి రిజర్వేషన్ దేనికి?
అక్కు పక్షి : బుద్ధి వంకర సార్!

ఫైరింజన్!!

శ్యామ్ : మీ ఫ్యాక్టరీ తగలబడి పోయిందని తెలిసి చాలా బాధపడ్డాను. ఇంతకీ మీ ఫ్యాక్టరీలో ఏం తయారు చేస్తారు?
రామ్ : మంటలార్పే యంత్రాలని..."

నక్షత్రాలు!

సోము : మా తాత పళ్ళు నక్షత్రాల వంటివి!
షీలా : ఎలా చెప్పగలవు.
సోము : అవి రాత్రిపూట బయటకు వస్తాయిగా!

కండల రావ్!

రాణి : మా ఆయన బాగా కండలు పెంచుతారు
వాణి : ఇంతకీ ఆయనేం పనిచేస్తారు?
రాణి : అవి కరిగిపోకుండా జాగ్రత్తగా ఇంట్లో కూర్చుని కాపాడు కుంటుంటాడు!

లక్ష!

జ్యోతిష్యుడు : నీకు లాటరీలో లక్షరూపాయలు తగిలే అవకాశం ఉంది!
సుందర్ : అయితే ఒక రూపాయి ఇవ్వు.. ఓ లాటరీ టిక్కెట్ కొంటాను!

డొనేషన్ !

రాఘవరావు : ఎంత అన్యాయమో చూశారా?

రంగారావు : ఏమైందేమిటి?
రాఘవరావు : నిన్న వానకి దారి పక్కగా ఉన్న కాన్వెంట్‌లో తలదాచుకోవటానికి చోటడిగితే దానికి పదివేల రూపాయలు డొనేషన్ అడిగారు.!

ఒద్దు!

కుమార్ : మీ హోటల్‌కి ఇంకెప్పుడూ రాను..
మేనేజర్ : ఏమైందిసార్?
కుమార్ : నాకింకేమీ వద్దన్నాక మీ సర్వర్ బిల్లు తెచ్చి ఇచ్చాడు

నిర్మూలన!

పార్వతి : మా అమ్మాయికి పెళ్లి కుదిరింది. కట్నం లక్ష!!
సుందరి : ఇంతకీ అబ్బాయి ఏం చేస్తుంటాడు?
పార్వతి : వరకట్న నిర్మూలన సంఘం అధ్యక్షుడు

ఆలస్యం !

జాహ్నవి : పాలెందుకాలస్యంగా తీసుకొచ్చావు?
పాలబ్బి : ఏం చెప్పమంటారమ్మా... పైపు బాగు చేస్తున్నారంట. నీళ్ళు ఆలస్యంగా వదిలారు. వారం పడుతుందంట. ఈ వారం రోజులూ ఇంతే.



- లక్ష్మీనారాయణ

జోక్స్ పంపాల్సిన మా చిరునామా : **నవ్వుల్ పువ్వుల్ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.**

ఆకులతో... గిఫ్టు బాక్స్ చేసేద్దాం

హాయ్ చిన్నారులూ... ఏంటి ఏం చేస్తున్నారు? స్కూలు, ట్యూషన్లతో బిజీ బిజీగా వున్నట్టున్నారే. అయినా పిల్లలన్నాక కాస్త అల్లరీ, ఆటలూ, పాటలూ, బొమ్మలూ వుండాలికదా. అందుకే ఈవారం మీ కోసం ఓ గిఫ్ట్ బాక్స్ తెచ్చాం. దాన్ని చేయడం ఎలాగో మీకు నేర్పిస్తాం. ఎంచక్కా మీ నేస్తాల పుట్టినరోజప్పుడో, మరో సందర్భంలోనో ఏదైనా బహుమతి ఇవ్వాలనుకుంటారుకదా! అప్పుడు ఈ గిఫ్ట్ బాక్స్‌లో ఆ బహుమతి పెట్టి ఎంచక్కా ఇచ్చేయొచ్చు. మనం స్వయంగా చేసిన బాక్స్ కనుక మనకు కూడా చాలా సంతోషంగా వుంటుంది. ఏమంటారు! మరి చెప్పేసుకుందామా!

కావలసిన వస్తువులు :-

మూత ఉన్న బూట్ల డబ్బా, పెయింటు, రకరకాల ఆకులు, మైనపు కాగితాలు, లావాటి పుస్తకాలు, గమ్, నీటు ., పెయింటు బ్రష్. చెమ్కీలు, పూసలు.

తయారు చేసే విధానం :-

ముందుగా మన పెరట్లోనో, మరో చోటో రకరకాల ఆకృతుల్లో వున్న ఆకులను సేకరించాలి. వాటిని రెండు మైనపు కాగితాల మధ్యలో వుంచాలి. ఇప్పుడు వాటిని లావాటి పుస్తకాల్లో వుంచి ఎండనివ్వాలి. తర్వాతే వాటిని మన గిఫ్ట్ బాక్స్ తయారీలో ఉపయోగించాలి. సరేనా! దీని వల్ల ఆకులు ముడతలు లేకుండా నున్నగా అవుతాయి. అందుకే ఈ ఏర్పాటన్నమాట. బూట్ల డబ్బాకు, మూతకు మనకు నచ్చిన రుంగుతో పెయింటు వేసుకుని ఎండనివ్వాలి. ఒక గిన్నెలో గమ్, నీళ్లు కలిపి ఉంచుకోవాలి. తర్వాత డబ్బాపైనా, మూతపైనా ఒక్కో ఆకును ఉంచి గమ్‌తో అంటించాలి. ఇంకా కలర్‌ఫుల్‌గా ఉండాలనుకుంటే ఆకులమీద కూడా మనికిష్టమైన రంగులతో పెయింటు వేసుకోవచ్చు. అంతే గిఫ్ట్ బాక్స్ రెడీ. ఈ బాక్స్ ఇంకా అదిరిపోవాలంటే... డబ్బా పైన అక్కడక్కడా చెమ్కీలు, పూసలు కూడా అతికించొచ్చు.

ఇందులోగానీ ఏదైనా బహుమతి పెట్టి మీ నేస్తాల కిస్తే వుంటుందీ! వాళ్ల కళ్లల్లో మెరుపుల్. మీ కళ్లల్లో మెరుపుల్. ఇద్దరికీ సంతోషమే. ఏమంటారు! మరి ఆకులను సేకరించే పనిలో వుంటే బావుంటుందనుకుంటా!

పదాలు రాద్దామా..

పిల్లలూ... కింద కొన్ని పదాలను ఇస్తున్నాం. వాటిలోని అక్షరాలు ముందూవెనుకగా వున్నాయి. మీకు క్లూకూడా ఇస్తున్నాం. అదేనర్రా ఆపద పక్కనే వాటికి సంబంధించిన సూచన కూడా వున్నాయి. మరింకెందుకు ఆలస్యం? వెంటనే ఆ పదాన్ని కరెక్ట్‌గా రాసేయండి.

1. AMEB- a ray of light
2. KSAB- what you do in the sun on a lazy winter morning
3. DSENUA – a cold dish you enjoy in summers
4. RDITOR EZNO -- the zone that forms the central belt of the earth
5. URAAOR – Roman goddess of dawn

రంగులేద్దాం

పిడుగులూ... కిందున్న బొమ్మలో రెండు రకాల గుర్తులున్నాయి. వాటిలో • గుర్తు వున్న చోట నలుపు, + గుర్తు వున్న చోట నీలం రంగు వేసి చూడండి. మీకొక అందమైన బొమ్మ కనిపిస్తుంది.



పెద్దల సంతకం

నెల్సన్ మండేలా



వేలిముద్రతో అమ్మాయి

హాయ్ చిన్నారులూ... వేలిముద్రలతో బొమ్మలు ఎలా చేయాలో నేర్చుకుంటున్నాం కదా. ఇదిగో ఈ వారం మీకోసం అమ్మాయి ముఖం తీసుకొచ్చాం. దీన్ని కూడా వేలి ముద్రతోనే చేశారు. మీరూ ప్రయత్నించండి. వచ్చేవారం మరో బొమ్మతో కలుద్దామా.

దారి కనిపెట్టేస్తే పోలా

నే ర్చు కుం దాం





3	9				2			6
	5			8	6			
2								3
	3		7					
		1		6		8		
					1		9	
4								7
			4	3			5	
8			6				3	2

పూర్తి చేస్తే...

ఫ్రెండ్స్... పైనున్న బాక్సులో కొన్ని గళ్లలో అంకెలు వేసి వున్నాయి. మరి కొన్నేమో ఖాళీగా వున్నాయి. ఇందులో ప్రతి చిన్న బాక్సులో 1 నుండి9 వరకు అంకెలు వేయాలి. ప్రతి లైనులో నిలువుగా చూసినా, అడ్డంగా చూసినా ఒక అంకె ఒకసారి మాత్రమే రావాలి. మరిక మొదలెట్టండి.

పొడుపు కథలు

1. గాజుల గల గలలు నావే, కోయిల కుహు కుహులు నావే, తుమ్మెద ఝుంకారములు నావే, అయితే నే నెవరు?

2. గుండ్రంగా వుంటుంది, చంద్రుడు కాదు, నల్లగా ఉంటుంది చీకటి కాదు. ప్రతిబింబం కన్పిస్తుంది అద్దం కాదు.

3 గుండు వాడికి మూడు కండ్లు.

4. గుడి నిండా నీళ్లు, గుడికి తాళం.







నవ్య నైపుణ్యాలకు 'నంది' పురస్కారాలు

- పెండ్యాల మురళి

నంది అవార్డులు...అత్యుత్తమ నటనకు, సాంకేతిక నైపుణ్యానికి ఇచ్చే గౌరవ పురస్కారాలు. ఇవి తెలుగు సినిమాకు సంబంధించినంతవరకు గుర్తింపుకు ప్రతిష్టాత్మక ప్రతీకలు. కొంచెం కళను, కొంచెం కమర్షియల్ విజయాలను మేళవించే పద్ధతిలో మన నంది అవార్డులుంటాయి. ఈసారి అవార్డులను పరిశీలిస్తే సందేశాత్మకం అనిపించుకున్నవి, సంచలన విజయం సాధించినవి పురస్కారాలను అందుకున్నాయి. నటీనటులు, సాంకేతికత నిపుణుల పరంగా చూసినా కొత్తపాతల మేలు కలయికలా విభిన్న తరహాలను అలరించిన విలక్షణత సాక్షాత్కరించింది. సామాజికతకన్నా సాంకేతికత పెద్దపీట వేసుకున్న వైనాన్ని ఈ అవార్డులు నిరూపించాయి.

కాలంతోపాటు మనిషి ఆలోచనలు మారుతుంటాయి. లేదంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉంటుంది. తాజాగా వెలువడిన 2008 'నంది అవార్డులను' పరిశీలిస్తే ఇదే అవగతమవుతుంది. అలాగే మారుతున్న సాంకేతిక, ఆలోచనా విధానానిదే పైచేయిగా కనిపిస్తుంది. సినిమారంగానికి డెబ్బై ఐదేళ్లు పూర్తయితే అందులో నందికి (2008 నాటికి) 45 ఏళ్ళు నిండాయి. ఇన్నేళ్ళకుగాను ఈసారి కొత్తతరం ఎక్కువ నందులు గెలుచుకోవడం విశేషం. ఉత్తమ చిత్రానికి గాను 'గమ్యం' ఎంపికైంది. స్టార్‌డమ్ లేకుండా కథాగమనంలో కొత్తదనం చూపిన దర్శకుడు జాగర్లమూడి రాధాకృష్ణ (క్రిష్) నేర్పరితనానికిది నిదర్శనం. డబ్బున్న అబ్బాయికి సమాజం ఎలా వుందో తెలియజెప్పే ప్రయత్నంలో తన గమ్యాన్ని చేరుకుంటాడు కథానాయకుడు. ఇక లావుగా, పొట్ట ఎక్కువగా ఉంటే అందరూ నవ్వుతారు. అలాంటి కృష్ణుడిని హీరోగా చేసి రెండు గంటలపాటు విసుగులేకుండా చూపించిన 'వినాయకుడు' ద్వితీయ ఉత్తమచిత్రంగా ఎంపికైంది. నేటి యువత ఆలోచనా విధానం ఎలా ఉంది? తాము చేస్తున్న వృత్తిలో పాశ్చాత్య ప్రభావం బారిన పడుతున్న సాఫ్ట్‌వేర్ రంగంలోనూ మానవసంబంధాలు ఎలా ఉన్నాయి? ఎలా ఉండాలనేది చాకచక్యంగా చూపిన చిత్రమది. 'ఆ నలుగురు' వంటి చిత్రాన్ని రూపొందించిన నిర్మాణసంస్థ దీన్ని రూపొందించి తాము సమాజానికి ఉపయోగపడే చిత్రాలే తీస్తామని

ప్రకటించింది. తృతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైన 'పరుగు'లో ప్రత్యేకత లేకపోయినా కుటుంబ నేపథ్యంలో తండ్రి బాధ్యతను గ్రహించి తను ప్రేమించిన యువతిని హీరో ఎలా సాధించుకున్నాడనే కథాంశంతో రూపొందింది. స్టార్‌డమ్ ఉండడంతో ఈ చిత్రం ఆకర్షణీయంగా ఉంది. ఇక ఉత్తమ నటి విభాగానికి వస్తే! తనిష్టపడే సినీస్టార్ లాంటివాడితో జీవితాన్ని పంచుకోవాలనుకున్న ఓ టీనేజ్ అమ్మాయి చివరికి ఎవరితో పెళ్లికి సిద్ధమైందనేది ఆసక్తికరంగా చూపించిన 'అష్టాచమ్మా' కుటుంబసమేతంగా చూడతగ్గ చిత్రంగా నిలిచింది. అందులో కీలక పాత్ర పోషించిన స్వాతి ఉత్తమ నటిగా ఎంపికైంది.

ఇవన్నీ ఒక ఎత్తయితే 'అరుంధతి'కి 10 అవార్డులు దక్కడం మరో విశేషం. అయితే సాంకేతిక విభాగాలకు చెందినవే అధికం. సంచలన విజయాన్ని చవిచూసిన ఈచిత్రంతో చలనచిత్ర పరిశ్రమ టెక్నాలజీపై దృష్టి సారించింది. 'అరుంధతి' నిర్మాతకు 'అంజి' చిత్రంతో చేతులు కాల్చుకున్న అనుభవమూ ఉంది. అయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో మేకింగ్‌పరంగా ఆధునికంగా తీశారు. అయితే ఈ సినిమాలో పరభాషా తారాగణం, సాంకేతిక సిబ్బంది పనిచేయడం ఓ లోపం. అయినప్పటికీ ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఈ చిత్రంలో ప్రదర్శించిన నటనకు సోనూ సూద్ ఉత్తమ విలన్ అవార్డు దక్కించుకున్నాడు. జేజమ్మ పాత్ర పోషించిన అనుష్కకు ప్రత్యేక జ్యూరీ అవార్డు లభించింది. 'విక్రమార్కుడు'లో పోలీసు ఆఫీసర్‌గా, రౌడీగా రెండు పార్శ్వాలను చూపించిన రవితేజకు అవార్డు రూపేణా నిరాశపర్చినా ఉత్తమ నటుడిగా 'నేనింతే'కు దక్కడం ఊరట. సినిమా నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో కృష్ణానగర్‌లో ఉంటూ తను డైరెక్టర్ కావాలనే కోరికతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎదిగి ఆ తర్వాత జరిగిన సంఘటనలతో మానసిక సంఘర్షణకు గురైన లోతైన పాత్ర అది. ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించనప్పటికీ నటనాపరంగా రవితేజకు, రచయితగా పూరీ జగన్నాథ్‌కు గుర్తింపు దక్కింది.

యువత మెరిపించింది!

ఈ ఏడాది అంతా యువరక్తానిదే పైచేయిగా నిలిచింది. స్టార్ ఇమేజ్ వెనక్కు వెళ్ళింది. హీరోలుగా, సాంకేతిక సిబ్బందిగా అంతా యువతే. ఇలా 65 విభాగాల్లో అవార్డులు ప్రకటించిన నంది అవార్డు కమిటీ ఈసారి తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచాయి. ఐదు విభాగాల్లో ఉత్తమంగా నిలిచే అర్హతగల చిత్రాలు లేవని తేల్చిచెప్పాయి. ఉత్తమ ప్రథమ బాలలచిత్రం, బాలల చిత్ర దర్శకుడు, డాక్యుమెంటరీ, హాస్యనటి, విద్యావిషయక చిత్రం విభాగాల్లో ప్రమాణాలకు తగ్గవి లేవని నంది అవార్డుల కమిటీ ఛైర్మన్ తమ్మారెడ్డి భరద్వాజ చెపుతూ ఇండస్ట్రీకి ఇదొక హెచ్చరికగా పేర్కొన్నారు.

అవార్డు చిత్రాలెలా ఉండాలి?

'కథ, కథనం బాగుండాలి. మంచి కథ ఎంచుకోవడం అనేది నిర్మాతలకు సంబంధించింది. దాన్ని దర్శకుడు అమలు చేయాలి. ఏదో సబ్సిడీకోసమో, ఏ సినిమా తీసినా జనాలు చూస్తారనో భావించడం చాలా పొరపాటు' అని తమ్మారెడ్డి అభిప్రాయపడ్డారు. రానురాను 1980 దశకం తర్వాత ఉత్తమ చిత్రాలు నిర్మించే చిత్తశుద్ధి లోపించింది. ఆ తర్వాత కాలంలో హింసాత్మక చిత్రాలే నంది అవార్డులకు అర్హత పొందగలిగాయి. ఎలా వెళ్ళిందంటే సీమ చిత్ర కథలకు, తొడకొట్టి డైలాగ్ చెప్పే సంభాషణలకు అవార్డులు దక్కాయి. ఏది ఎలా ఉన్నా ఈసారి ఎటువంటి రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా తమ్మారెడ్డి భరద్వాజ న్యాయం చేయడంలో సక్సెస్ సాధించారనే పరిశ్రమ వర్గాలు కితాబిస్తున్నాయి.

ఎంపిక ఎలా జరుగుతుంది?

సినిమా, టీవీ, నాటక రంగానికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ చలనచిత్ర టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ (ఎఫ్.డి.టి.ఎన్.టి.సి.) రాష్ట్ర ప్రభుత్వానికి చెందినది. దీని ఛైర్మన్ పార్థసారథి. ఈయనకు అనుబంధంగా నంది కమిటీ ఉంటుంది. నంది కమిటీ ఛైర్మన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నుకుంటుంది. ప్రారంభం నుంచి కమిటీ ఛైర్మన్‌గా హైకోర్టు జడ్జిని నియమించేవారు. ఈ విధానం చాలాకాలం కొనసాగింది. అయితే సినిమారంగంపై అవగాహన కలిగినవారిని సినిమారంగం నుంచి కానీ

'నంది' అంటే...

దక్షిణభారత చలనచిత్రరంగం శాశ్వత వనరుల దృష్ట్యా మదరాసు కేంద్రంగా ఉండిపోతే తెలుగు సినిమాను తెలుగునేలకు రప్పించాలనే మహదాశయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1965లో బృహత్తర నిర్ణయాన్ని తీసుకుని 64 నుంచి తెలుగులో నిర్మించిన చలనచిత్రాలలో అత్యుత్తమైనవాటిని ఎంపికచేసి నగదుతో సహా నంది అవార్డు ఇవ్వాలని అప్పటి నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా తెలుగు నిర్మాతలకు కొత్త ఊపిరి పోసింది ప్రభుత్వం. దానికి ఏదో సింబల్ పెట్టాలి గనుక... దేవాలయంలోని లేపాక్షి (నంది)ని గుర్తుగా పెట్టాలనే స్ఫురణ రావడంతో సింబల్‌గా ఖాయం చేశారు. ఉత్తమ చిత్రాల స్థాయినుంచి నటీనటులు, టెక్నీషియన్లకు అవార్డులు ఇవ్వడం మారింది. కాక్రమంలో చాలా మంది హీరోహీరోయిన్లకు సొంత గొంతు లేనివారు రావడంతో వారికి గాత్రదానం చేసిన డబ్బింగ్ ఆర్టిస్టులకు కూడా గుర్తింపు రావాలనే వాదన మొదలైంది. ఆ తర్వాత 1999లో ఫైట్‌మాస్టర్‌నూ ఆ క్యాటగిరీలో చేర్చారు. ఆ తర్వాత సినిమాకు, ప్రజలకు, ప్రభుత్వానికి వారధులైన పాత్రికేయులను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వ అవార్డుల మాదిరిగానే వారినీ నంది అవార్డుల్లో చేర్చారు. అందులో భాగంగానే ఉత్తమ సినీ విమర్శకుడు, ఉత్తమ సినీ గ్రంథానికి నంది ఇవ్వాలని 1993లో సంకల్పించారు. తొలి సినీ విమర్శకుడిగా సీనియర్ ఫిలిం జర్నలిస్టు పి.ఎస్.ఆర్. ఆంజనేయశాస్త్రి [illegible] అందుకున్నారు. ఈసారి [illegible] శరత్‌కుమార్‌కు దక్కింది.

స్వాతి

మరే ఇతరులనుకానీ జ్యూరీ ఛైర్మన్‌గా నియమించాలనే అభిప్రాయం వ్యక్తం కావడంతో 1994 నుండి సినీప్రముఖులు డివిఎస్ రాజు, గుమ్మడి, షావుకారు జానకి, తమ్మారెడ్డి కృష్ణమూర్తి, ఏడిద నాగేశ్వరరావు; టి.ఎల్. కాంతారావు, వి.ఎస్. రమాదేవి ఛైర్మన్లుగా వ్యవహరించారు. కమిటీ సభ్యులను ఛైర్మన్ కొందరిని ఎంపికచేస్తే ఆయన అంగీకారంతో ప్రభుత్వం కొంతమందిని నియమిస్తుంది. మొత్తం 14 మంది సభ్యులుంటారు. కమిటీలో సినిమా, సాహిత్యం, నిర్మాత, దర్శకుడు, నటీనటులు, కెమెరామెన్, సంగీత దర్శకుడుతోపాటు మరికొంతమంది రాజకీయ నేపథ్యంగలవారు ఉంటారు. ఎంతమంది ఉన్నా సబ్‌కమిటీ నిర్ణయించిన అవార్డులకు అందరూ అంగీకారం తెలుపుతారు. ఈ కమిటీ కాలపరిమితి ఏడాది మాత్రమే. వీరంతా 40 రోజులపాటు నామినేట్ అయిన చిత్రాలను చూడాల్సి ఉంటుంది. అందుకు రోజుకు కొంత గౌరవవేతనాన్ని ఎఫ్.డి.సి. అందిస్తుంది.

క్రిష్

నంది అవార్డులతోపాటు మరికొన్ని అవార్డులను ప్రభుత్వం ఇస్తుంది. రఘుపతి వెంకయ్య అవార్డు, ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డుతోపాటు ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టుకు గుమ్మడి వెంకటేశ్వరరావు, బంగారు పతకం, స్క్రీన్‌ప్లే రచయితకు కెఎస్. ప్రకాశరావు బంగారు పతకం, ఉత్తమ బాలల చిత్రానికి తాతినేని ప్రకాశరావు బంగారు పతకం, ఉత్తమ దర్శకుడికి దుక్కిపాటి నెలకొల్పిన కెవిరెడ్డి బంగారు పతకం, జమున బంగారు పతకాలను కూడా ఈ అవార్డులతోపాటే ప్రదానం చేస్తారు.



'అరుంధతి'లో సోనూసూద్, అనుష్క

నగదు పెంపు

నంది అవార్డుల ఆరంభంలో వరుసగా పది, మూడు, వెయ్యి రూపాయల నగదును, నందులతోపాటు ప్రశంసా పాత్రాలను ఇచ్చేవారు. కాలక్రమేణా నగదుబహుమతిని పెంచుతూ వచ్చారు. అది నేటికి మరింత పెరిగింది. ఉత్తమ చిత్రానికి ఆరంభంలో 10వేల నగదు బహుమతి అందేది. నేడది 75 వేలైంది. అదే మిగతా కేటగిరిలో 25వేలు 50వేలైంది. ఇదే వేదికమీద ఇచ్చే రఘుపతి వెంకయ్య అవార్డును 50 వేలనుంచి 2 లక్షలు చేశారు. ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డును 5 లక్షలు, ఇంకా బి.ఎన్.రెడ్డి అవార్డుతోపాటు నాగిరెడ్డి, చక్రపాణి అవార్డులకు రెండు లక్షల రూపాయలను పెంచారు.

అపశృతి

నంది అవార్డు ఎంపిక అనేది చాలా రహస్యంగా జరుగుతుంది. కమిటీ అవార్డు లిస్టును ముఖ్యమంత్రికి ఇవ్వడం ఆనవాయితీ. అటువంటిది చంద్రబాబునాయుడు హయాంలో అవార్డులు లీకయి ఆయన ప్రకటించే రోజుకే పత్రికల్లో ప్రచురితం కావడంతో ఆయన కమిటీని మందలించారు. దాంతో అప్పటి నుంచి ఆ ప్రక్రియంతా చాలా రహస్యంగా జరుగుతోంది. అప్పట్లో నంది అవార్డుల జాబితాను టైప్‌చేసే టైపిస్టు వల్లే లీకయిందని విమర్శ ఉంది. దీంతో సి.ఎం. పరిశీలించి ఆయన ఆమోదం పొందేవరకు ఎవరూ ఆయన రూమ్ నుంచి బయటకు పోకూడదనే కచ్చితమైన నిబంధన పెట్టారు.

అవార్డుల క్రమం

1964లో ఉత్తమ, ద్వితీయ, తృతీయ చిత్రాలకు బంగారు, రజిత, కాంస్య నందులతో 'డాక్టర్ చక్రవర్తి', 'కీలుబొమ్మ', 'గుడిగంటలు' చిత్రాలకు దక్కాయి. అప్పుడు సమాజాన్ని సంస్కరించే సినిమాలు వచ్చేవి. గూడవల్లి రామబ్రహ్మం, బి.ఎన్.రెడ్డిలతో ప్రస్థానం మొదలైనా రానురాను చిత్రకథాంశాల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. పౌరాణికాలు, జానపదాలు, సాంఘికాలకు సమాంతరంగా వచ్చేవి. 'డాక్టర్ చక్రవర్తి'తో నంది అవార్డు ప్రారంభమైతే ఆ ప్రేరణతో అక్కినేని–ఆదుర్తి మరిన్ని మంచి చిత్రాలు నిర్మించే ప్రయత్నం చేశారు. ఇంకా ఎందరో తీసిన ఉత్తమ చిత్రాలను నంది అవార్డులు వరించాయి. ఈ అవార్డులు అందుకోవాలనే తపనతో ఉత్తమ చిత్రాలను నిర్మాణం చేశారు కొందరు. 1965లో వి. మధుసూదనరావు దర్శకత్వంలో 'అంతస్తులు'కు బంగారు నంది, ద్వితీయ ఉత్తమచిత్రంగా ఎన్.టి.ఆర్. నటించిన 'శ్రీకృష్ణపాండవీయం'కు రజిత పతకం దక్కింది. 1968లో ఎస్వీ రంగారావు దర్శక నిర్మాతగా తీర్చిదిద్దిన 'బాంధవ్యాలు'కు స్వర్ణ నంది దక్కింది. 74లో కృష్ణ కథానాయకుడిగా వి. రామచంద్రరావు, కె.ఎస్.ఆర్.దాస్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన 'అల్లూరి సీతారామరాజు'కు స్వర్ణ నంది దక్కింది. 75లో శోభన్‌బాబు నటించిన 'జీవనజ్యోతి'కి స్వర్ణనంది దక్కగా, సంగీతాన్ని

నమ్ముకుని దాన్నే ప్రాణంగా జీవించిన శంకరశాస్త్రి కథాంశంతో రూపొందిన 'శంకరాభరణం' 79లో స్వర్ణనంది గెలుచుకుంది. అదే ఏడాది ద్వితీయ ఉత్తచిత్రంగా గౌతమ్‌ఘోష్ రూపొందించిన 'మా భూమి'కి దక్కింది. ఇక 2001లో బాలకృష్ణకు 'నరసింహుడు'తో నంది ఆహ్వానిస్తే, 2002లో 'ఇంద్ర'తో చిరంజీవిని అక్కునచేర్చుకుంది. కాకపోతే 'సంతోషం'తో నాగార్జున కూడా నంది అందుకున్నారు. ఇలా ఇద్దరు హీరోలకు దక్కడం తొలిసారి.

వ్యక్తిగతంగా అక్కినేని నాగేశ్వరరావుకు 1964 'చక్రవర్తి' నుంచి 1994 'బంగారు కటుంబం' వరకు 13 నందులు స్వాగతించాయి. కె. విశ్వనాథ్ దర్శకత్వం వహించిన సినిమాలకు 1965 'ఆత్మగౌరవం'తో కాంస్యనందితో శ్రీకారం చుట్టి 2004 'స్వరాభిషేకం'వరకు వివిధ నందులు ఆయా చిత్రాలకు దక్కుతూనే ఉన్నాయి. చిరంజీవి 'స్వయంకృషి' నుంచి 'ఇంద్ర'వరకు మూడు నందులు, వెంకటేష్‌కు 'ప్రేమ' నుంచి 'కలిసుందాంరా' వరకు మూడు, నాగార్జునకు 'అన్నమయ్య, సంతోషం'కు దక్కాయి. జగపతిబాబుకు 'మావిచిగురు' (96) నుంచి 'అంత:పురం'కు మూడు, విజయశాంతికి 'ప్రతిఘటన (85) నుంచి ఒసేయ్ రాములమ్మ' వరకు మూడు, జయసుధకు 'ఇది కథకాదు' (95) నుంచి (83) 'ధర్మాత్ముడు' వరకు నాలుగు, స్వర్గీయ సౌందర్యకు రెండు అవార్డులు దక్కాయి.

గాయకుల్లో ఎక్కువ నందులు అందుకున్న వారు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం. 78లో 'నాలాగ ఎందరో' చిత్రాన్నుంచి 2003 'సీతయ్య'లో 'ఇదిగో రాయలసీమ గడ్డ' పాట వరకు 16 నందులు వరించాయి. సహాయనటుడిగా 'పవిత్రబంధం'కూ అందుకున్నారు. గాయనీమణుల్లో పి.సుశీల కంటే జానకి అగ్రస్థానంలో ఉంది. నాలాగా ఎందరో (78) నుంచి గోదావరి పొంగింది (89) వరకు 6 నందులు సుశీల దక్కించుకుంటే, జానకి 80లో 'వాసవి కన్యకాపరమేశ్వరి మహత్యం' నుంచి 2000లో 'శ్రీసాయి మహిమ' వరకు తొమ్మిది నందులు పొందారు. వాణీజయరాం 'శంకరాభరణం'లో నంది పొందితే, ఎస్.పి.శైలజ 'శుభసంకల్పం'లో సీతమ్మ అందాలు పాటకు దక్కించుకున్నారు. చిత్రకు ఏడు నందులు దక్కాయి.

రఘుపతి వెంకయ్య అవార్డులు 80లో ఎల్.వి. ప్రసాద్ నుంచి ప్రారంభమై భానుమతి, బాపు-రమణ, డివిఎస్.రాజు, అక్కినేని, దాసరి, కె. విశ్వనాథ్, సాలూరి రాజేశ్వరరావు, దుక్కిపాటి మధుసూదనరావు, తోపాటు 2000లో కాంతారావుకు 2004లో తొలితరం తెరవెలుగు కృష్ణవేణికి దక్కింది. ఎన్టీఆర్ జాతీయ అవార్డులు 97లో దిలీప్‌కుమార్‌తో ఆరంభమైనాయి.

ప్రతిభను ప్రోత్సహించాలి

ఈసారి రెగ్యులర్ సినిమాలకు కాకుండా కాస్ట్యూమ్స్, మేకప్, సెట్ వంటి కొన్ని సాంకేతిక శాఖలకు అవార్డు దక్కడం హర్షణీయం. ఎక్కువగా ప్రజాదరణపొందిన సినిమాలకే కమిటీ ఓటేసింది. ఈసారి అగ్రహీరోల చిత్రాలు లేకపోవడం కూడా నవ్యతకు నాంది పలికింది. అరుంధతిలో అనుష్కకంటే అష్టాచమ్మాలో స్వాతి చేసిందేమి లేదనే విమర్శ ఉన్నా, తెలుగుదనం స్వచ్ఛత ఉట్టిపడే నటీమణికి ఇవ్వాలనే సదుద్దేశ్యం మెచ్చుతగింది. అనుష్కకు గ్రాఫిక్స్ తోడు కావడం, డబ్బింగ్ వేరే వారు చెప్పడం వంటివి మైనస్ కాగా, స్వాతి అచ్చమైన తెలుగు మాట్లాడే అమ్మాయి కావడంతో విమర్శకుల నోళ్లు మూయించినట్లయింది. ప్రతినాయకుడి కేటగిరిలో పరభాషా నటుడికి దక్కడంతో తెలుగులో అంత సామర్థ్యంగల నటులు లేరనుకుంటే పొరపాటే. కానీ పరభాషా చిత్రాల్లో మన వారు నటిస్తే ఇటువంటి అవార్డు దక్కడం అసంభవం. అయినవారికి ఆకుల్లో కానివారికి కంచాల్లో చందంగా ఇక్కడి ప్రతిభను నీరుగార్చకుండా చూస్తే ఎంతోమంది నటులు వెలుగులోకి వస్తారనేది ఇండస్ట్రీవర్గాలు భావిస్తున్నాయి.

నంది అవార్డు అనేది ప్రోత్సాహకరంగా ఇచ్చేది. ఈ రంగానికి మరింత కృషి చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. నంది అంటే ఒకప్పుడు ఐ.ఎస్.ఐ. మార్కుగా ఉండేది. వారంతా గొప్ప కళాకారులుగా ఇండస్ట్రీ భావించేది. మధ్యలో ప్రభుత్వాలు రెగ్యులర్ చేయకపోవడం, కొన్ని వివాదాస్పదం కావడంతో అటు చలనచిత్రరంగానికి, ఇటు ప్రేక్షకులకు ఉత్సాహం పోయింది. అదే సమయంలో హైదరాబాద్‌లో పలు ప్రైవేట్ సంస్థలు తమ యోగ్యతలకోసం, తమ అవసరాలకోసం అవార్డులిస్తున్నారు. దీంతో ఆర్టిస్టుకు ఏదో రూపేణా అవార్డులు పుడుతూనే ఉన్నాయి. దానివల్ల వీటిపై శ్రద్ధ తగ్గిపోయింది. అది ఎలా వెళ్ళిందంటే... అవార్డు వచ్చినందుకు సంతోషంగా ఉన్నా, ఇకమీదట మంచి సినిమాలు తీయకూడదనే పాఠం కూడా తనకు నేర్పిందని 'నేనింతే' సంభాషణల రచయిత, దర్శకుడు పూరీజగన్నాథ్ వ్యక్తం చేశారు. ఆమధ్య 'హరివిల్లు' అనే చక్కటి బాలల చిత్రాన్ని తీసినా కమర్షియల్‌గా సక్సెస్ సాధించడకపోవడంతో ప్రజల రివార్డులేని అవార్డు చిత్రాలు తీయనని డా॥ డి. రామానాయుడు స్పష్టం చేశారు. ఆ తర్వాత 'హోప్' అనే చిత్రాన్ని తీసినా జాతీయస్థాయి గుర్తింపు పొందినా తను చేతులు కాల్చుకున్నానని పేర్కొన్నారు. మరికొంతమంది నటులు ఈ అవార్డులు షోకేసులో పెట్టుకోవడానికే పరిమితమనీ, ప్రేక్షకులు మెచ్చి ఆశీర్వదించిందే తమకు పెద్ద అవార్డని పేర్కొన్న సందర్భాలున్నాయి. అందుకే తగిన పద్ధతిలో తగిన విధంగా సామర్థ్యంగా ఇచ్చిన పక్షంలో అవార్డుకు వన్నె తగ్గదు. అప్పుడే నంది అవార్డు వస్తే ఆస్కార్ అవార్డు వచ్చినట్టు ఫీలవుతారు. ఆ దిశగా నిర్మాణంలో, కథల్లోనూ చేసే పనిలోనూ ప్రతివారూ కృషిచేయాలి. కాగా, ప్రోత్సాహకరంగా జర్నలిస్టులకిచ్చే అవార్డులను ప్రింట్ మీడియాకు దూరంగా ఉన్న కొందరు ఆమధ్య అందుకోవడంపై ఇండస్ట్రీలో విమర్శలు వచ్చాయి. మరోవైపు తెలుగు సినిమా గురించి ఆంగ్ల పత్రికలు కూడా రాస్తున్నాయి కాబట్టి వాటినికూడా జతచేస్తే బాగుంటుందనే అభిప్రాయం చాలామందిలో వ్యక్తమవుతోంది. ★

అప్పటి జర్నలిస్టు

సినీ పాత్రికేయులకు అవార్డు ఇవ్వాలని కోరిన అలనాటి జర్నలిస్టు హర్జా శతర్‌కుమార్. నేటికీ పలు పత్రికల్లో వ్యాసాలు రాస్తున్న ఆయునకు ఈ ఏడాది ఉత్తమ సినీ విమర్శకుడి అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ... ఎటువంటి ఒత్తిడులకు లొంగకుండా అవార్డు ప్రకియ సాగిందంటూ.. తాను 35 ఏళ్ళుగా జర్నలిస్టుగా ఉన్న వైనాన్ని గుర్తుచేశారు. మదరాసులోని సినీరమ నుంచి హైదరాబాద్‌లో జ్యోతిచిత్ర, ఆంధ్రభూమి వంటి దిన, వార, మాస పత్రికలకు రాస్తున్నట్లు చెప్పారు. 'ఆటా'తోపాటు ఎన్నో పురస్కారాలు అందుకున్న ఆయన శ్యామ్‌బెనగల్ తీసిన 'హాయిదక్కన్' అనే డాక్యుమెంటరీలో ప్రధాన పాత్ర పోషించారు.

శరత్ కుమార్

క్రైమ్ కథ

మూడు చుక్కలు

- యర్నాగుల సుధాకరరావు

క్షణాల్లో స్టోర్‌రూమ్‌లో ఉన్న సిస్టమ్‌ను తెప్పించి టేబుల్‌మీద పెట్టించాడు ఎమ్.డి. హార్డు డిస్కు బయటికి తీసి "దీన్ని తీసుకు వెడుతున్నాను. తర్వాత మీకు పంపేస్తాను" చెప్పి వ్యానెక్కాడు స్వరూప్.

"హత్యాస్థలంలో ఏదో ఒక ఆధారం పోలీసులకు చిక్కుతుంది. ఎంత ప్లాన్డ్‌గా మర్డర్ జరిగినా అందులో హంతకుడు తనకు తెలియకుండానే తప్పు చేస్తాడు. ఏదో ఒక ఆధారం వదిలి పోతాడు. మరి కుట్టిమేరీ హత్యాస్థలంలో మనకు ఏ ఒక్క ఆధారమూ కనిపించలేదు. ఆమె ఇంట్లో హత్యకు గురైంది. ఎలాంటి దోపిడీకి గురికాలేదు. కేవలం ఆమె ప్రాణం తీశారు. ఆమె ఒంటిమీద ఆభరణాలు కూడా అలానే ఉన్నాయి" చెప్పాడు పైఅధికారి.

ఎదురుగా కూర్చుని వింటున్న డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ స్వరూప్ కుట్టిమేరీ ఫైలు తిరగేస్తూనే "సార్ మర్డర్ జరిగి 14నెలలు అయింది. మనం ఒక్క ఆధారం కూడా పట్టుకోలేకపోయాం సరే. మూడు నెత్తురు చుక్కలు లభించాయి. వాటి ద్వారా హంతకుడు ఎవరన్నది తెలియలేదు. బ్లడ్‌గ్రూప్ అనుమానితులు కొందరిని ప్రశ్నించి వదిలేశారు. ఇక మేరీ హంతకుడితో పెనుగులాడినట్టులేదు. నిద్రలోనే హత్య చేశారు. ఆ రక్తపుచుక్కల వల్ల పరిశోధనకు ఒరిగింది ఏమీ లేదు. నేను నా పద్ధతిలో పరిశోధిస్తాను" చెప్పి లేచాడు.

స్వరూప్ పోలీస్ వాన్‌లో తిన్నగా మేరీ పనిచేసిన ప్రయివేట్ సంస్థకు వెళ్లి ఆరాతీశాడు. "యాజమాన్యం ఆరు మాసాల క్రితం మారిపోయింది. స్టాఫ్ కూడా కొత్తవారే ఉన్నారు. మేరీహత్యకు గురైందని తెలుసు తప్పితే ఆమె గురించి ఏమీ తెలియదు. స్టాఫ్‌లో చాలామంది ఆమెను చూడనైనా చూడలేదు" చెప్పాడు అక్కడ ఎమ్.డి.

స్వరూప్ ఆ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసుకుంటున్న ఉద్యోగులను అడిగాడు. "ఆమె కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేశారు. ఆమె వాడిన సిస్టమ్ ఇప్పుడు వాడుకలో ఉందా?"

"మేరీ ఇక్కడ జీతభత్యాలు ఎకౌంట్సు, ఇంటర్ నెట్‌వర్కు చేసేది. టోటల్‌గా కరెస్పాండెన్సీ ఆమె చూసేది. ఆమె సిస్టమ్ స్టోర్ రూమ్‌లో పడేశాం. మాకు ఆమె చేసే పనులు అవసరంలేదు. మేము చేసే వ్యాపారం ఫైదేశాలతోనే. అందుకే ఆమె చేసే లావాదేవీలను చూడనైనా చూడలేదు" బదులిచ్చాడు ఎమ్.డి.

"నాకు ఆ సిస్టమ్ చూపించగలరా?"

క్షణాల్లో స్టోర్‌రూమ్‌లో ఉన్న సిస్టమ్‌ను తెప్పించి టేబుల్‌మీద పెట్టించాడు ఎమ్.డి. హార్డు డిస్కు బయటికి తీసి "దీన్ని తీసుకు వెడుతున్నాను. తర్వాత మీకు పంపేస్తాను" చెప్పి వ్యానెక్కాడు స్వరూప్.

తనవద్ద ఉన్న మేరీ డైరీని తిరగేస్తే ఆమె ఏమీరాసుకోలేదు. ఏవో తేదీలున్నాయి. రెండు ఈమెయిల్ ఐడీలున్నాయి. రాత్రి సిస్టమ్‌లో హార్డుడిస్కు పెట్టి తెరిచాడు. ఆమె చాలా కంపెనీలతో వ్యాపార లావాదేవీలు చేసినట్టు అనేక ఫైళ్లు తెరిస్తే తెలిసింది. ఆమె ఇంగ్లీషు లెటర్సు చాలా బాగున్నాయని కొన్ని ఉత్తరాలు ఒకటికి రెండుసార్లు చదివాడు. ఆమె మెయిల్ తెరిచాడు. ఆమె ఒక కోర్టులో ఆస్తులపై కేసు వేసింది. వాయిదాలకు వెడుతోంది. ఆమె ఆస్తులను తనకు, తన చెల్లెలికి దక్కాలని కోర్టులో కేసు వేసింది. తన తండ్రి వ్యసనాల కారణంగా అక్కడ ఒక అయ్యర్‌కు ఆస్తులు కుదువబెట్టి డబ్బు వాడుకున్నాడు. ఆ తరువాత ఆస్తులను డబ్బు కట్టి విడిపించుకోలేదు. కొన్నాళ్లకు తండ్రి మరణంతో అయ్యర్ ఆస్తులు తనవేనని గూండాయిజం చేశాడు. కోర్టులో కేసు ఈదాలంటే తను ఉద్యోగం చేస్తే తప్ప లాయర్ ఫీజులు చెల్లించలేనని ఆమె ఇలా కష్టపడి కేసు ఈదుతోందని ఇన్‌స్పెక్టర్ స్వరూప్‌కు అర్థమైంది. తనచెల్లెలు భర్త జయచంద్రన్‌కు ఆమె డబ్బు పంపిస్తూ రాసుకున్న ఉత్తరాలు చదివాడు. కోర్టుకు సంబంధించిన ఖర్చులన్నీ మేరీయే భరిస్తోంది. కేసు ముగింపు దశకు వచ్చింది. అయ్యర్ కోర్టులో ఏ ఒక్క ఆధారమూ చూపలేకపోవడంతో జడ్జి ఒకటి రెండుసార్లు మందలించాడు. వీటిపై మెయిల్ ఉత్తరాలు చదివాక స్వరూప్‌కు తొలిసారి జయచంద్రన్ మీద అనుమానం వేసింది. స్వరూప్ చెంగనూర్ వెళ్లాడు. జయచంద్రన్ గురించి అక్కడ పోలీసులను అడిగి తెలుసుకున్నాడు. వాడిమీద రెండుమూడు చిన్న నేరాలు నమోదు అయ్యాయి. బైకుల దొంగతనం కేసు ఒకటి ఈదుతున్నాడని చెప్పారు. విషయం చెప్పి జయచంద్రన్‌ను రప్పించాడు. ఠాణాకు వచ్చాక ఈ రోడ్ నుంచి పోలీసులు వచ్చారని తెలిసిన వెంటనే చెమటలు పోశాయి జయచంద్రన్‌కు. స్వరూప్ అతణ్ని నఖశిఖపర్యంతం చూసి మేరీ అనే మీ వదిన హత్యకు గురైన చోట మూడే నెత్తురుచుక్కలు మాకు ఏకైక ఆధారంగా లభించాయి. ఇక్కడ నీ గురించి ఆరా తీస్తే నీ చరిత్ర తెలిసింది. నీ చేయి సెప్టిక్ అయి తగ్గకుండా ఉందని విన్నాను. మేరీ ఇంట నీకు గాయమైంది. అది నీపాపం పండించడానికి సెప్టిక్ రూపంలో నిన్ను వేధిస్తోంది కదూ!"

జయచంద్రన్ ఆ మాటలు వింటూనే గోడ పట్టుకుని నేలమీద కూర్చుండిపోయాడు. "యస్ నేను చెప్పింది నిజం. ఆస్తులు కోర్టు ద్వారా ఇద్దరు అక్కాచెల్లెళ్లకు సంక్రమించనున్నాయి. మేరీని చంపితే ఆమె చెల్లెలైన నీభార్యకు రెండు ఆస్తులు నీకు దక్కుతాయని నీవే చంపి వచ్చేశావు. అవునా? కాదా?" అక్కడే ఉండి వింటున్న మళయాళీ పోలీసులు జయచంద్రన్ వైపు గుర్రుగా చూసి ఒక్క కుమ్ముకుమ్మారు. మణికట్టు వద్ద బ్యాండేజి ఊడొచ్చి రక్తం కారింది. స్వరూప్ వారిని ఆపాడు.

"సార్! ఇలా అయితే వీడు చెప్పడు. మాకు ఈరోజు వీడిని వదిలేయండి. రేపు ఉదయానికి చిలక మాదిరి అన్ని చెబుతాడు" అక్కడ ఠాణా అధికారి చెబుతూనే నిందితుణ్ని బూటుతో తన్నాడు.

"సార్! నేను చెబుతాను. నన్ను మా పోలీసులకు అప్పగించొద్దు. నేను మా వదిన మేరీని చంపేశాను. మీరు ఊహించినట్టే ఆస్తులు అయ్యర్ నుంచి ఏ క్షణమైనా మాకు దఖలుపడతాయి. ఈమధ్య అయ్యర్ నన్ను పిలిచి కోర్టులో కుమ్ములాడుకునేకంటే కాంప్రమైజ్ అయితే బావుంటుంది అని చెప్పాడు. మేరీ సరేనంది. నేను ఆమెతో మాట్లాడేందుకు ఎవరికీ చెప్పకుండా మేరీని కలుసుకోవడానికి నైట్ ట్రెయిన్ ఎక్కి ఈరోడ్‌లో దిగాను. అక్కడే నా ఆలోచనలు మారాయి. మేరీని చంపితే ఆమె ఆస్తి కూడా నా భార్యకు దక్కుతుందనుకున్నాను. ఆ రాత్రి ఆమెకు రసగుల్లా జ్యూస్‌లో మత్తు టాబ్లెట్ మెత్తగా నూరి కలిపి తాగమని కోరాను. కోర్టులో గెలుస్తున్నామన్న ఆనందంతో ఆమె నేనిచ్చిన జ్యూస్ తాగింది. నిద్రలో ఉండగా తలగడ దిండుతో ఊపిరాడకుండా చేసి చంపేశాను. ఎందుకో ఆమె శవం చూశాక భయమేసి ఇంటిముందు నుంచి కాకుండా వెనుకనుంచి పారిపోతుంటే అక్కడ తలుపుకున్న రేకు ఊడి కత్తిలా నా మణికట్టుకు చీరుకుపోయింది. చుర్రుమనడంతో ఏదో కరిచిందని దులిపాను. ఆ వెంటనే గాయాన్ని రుమాల్‌తో అద్దుకుని వచ్చేశాను. గాయాన్ని పట్టించుకోకపోవడంతో దీర్ఘకాల గాయంగా ఇప్పుడు నన్ను బాధిస్తోంది" అని చెప్పాడు.

జయచంద్రన్‌తో స్వరూప్ వ్యాన్ ఎక్కాడు.

★



ఇవ్వడానికీ ధైర్యముండాలి!

చనిపోయిన తర్వాత అవయవ దానం చేయడానికి చాలా మంది తమ పేర్లను నమోదు చేయించుకుంటుంటారు. అలా ఇచ్చిన వాళ్లూ చాలామంది ఉన్నారు. దీని వల్ల ఎందరికో ప్రాణదానం చేసినవారయ్యారు. అయితే బతికుండగానే అవయవదానం చేయాల్సి వస్తే... అందుకు చాలా ధైర్యం, గట్స్ ఉండాలి!

మమత చాలా తెలివికలది. దయాగుణం, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే గుణం, సమయస్ఫూర్తి కలది. ఒక రోజు తన తమ్ముడు సుమంత్ అనారోగ్యంగా ఉండడంతో చూద్దామని హైదరాబాద్ వెళ్లింది. తీరా చూస్తే... పెద్ద సమస్యే. సుమంత్ కిడ్నీ ఒకటి చెడిపోవడంతో వెంటనే మార్చాలన్నారు డాక్టర్లు. విషయం తెల్సిన మమత అక్కడిక్కడే పెద్దపెట్టున ఏడ్చేసింది.

"వాడికి ఏమంత వయసైపోయిందని ఈ జబ్బొచ్చింది? నిన్నగాక మొన్న పెళ్లిచేసుకున్నాడు. పదిరోజులు కూడా సుఖపడిందిలేదే! ఇంతలోనే ఈ ఉపద్రవం వచ్చిపడాలా? అయినా ఇప్పటికిప్పుడు కిడ్నీ ఎక్కడినుంచి వస్తుందంట?" అంటూ శోకాలు తీసింది. కానీ ఈ శోకం లోంచే ఓ ఆలోచన వచ్చిందామెకు. తనే ఆ కిడ్నీ ఇస్తే... అనుకుంది. అయితే అందుకు తన భర్త అనుమతి తీసుకోవాలనుకుంది. ఒకటి రెండు రోజులు అక్కడే వుండి తమ్ముడికి ధైర్యవచనాలు చెప్పి...తిరుగు ప్రయాణమైంది.

ఇంటికొచ్చాక మనసులోని ఆలోచనను భర్త ముందుంచింది. అతను ఏమాత్రం ఆలోచించకుండా నవ్వుతూ...

"అదే పరిస్థితిలో నేనుంటే నువ్విలా ఆలోచిస్తూ ఉండేదానివా? నువ్వు తీసుకున్న నిర్ణయం చాలా మంచిది. సరైనదికూడా. ఆ ప్రకారమే చెయ్యి" అన్నాడు.

ఎక్కడ కాదంటాడోనని లోలోన భయపడినా భర్త చెప్పిన మాటతో తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది మమత.

అయితే మమత తీసుకున్న నిర్ణయం గురించి తెల్సుకున్న చుట్టాలు, పక్కాల్లో మాత్రం ఒకింత ఆశ్చర్యం, మెచ్చుకోలు...వ్యక్తమయ్యాయి.

◆◆◆

మమత స్నేహితురాలు సమత. ఓ రోజు వాళ్ల పిల్లలిద్దరూ జ్యూస్ తాగే విషయంలో గొడవపడుతుంటారు. అది కొట్లాటదాకా వెళుతుంది. అదంతా చూసిన సమతకు మమత విషయం గుర్తొస్తుంది. వెంటనే విషయం అంతా వాళ్లకు అర్థమయ్యేలా చెప్తుంది. దానికి పిల్లలిద్దరూ తమ చిట్టి బుర్రకు తట్టిన ప్రశ్నలడిగి తెల్సుకుంటారు.

అయితే ఆ వెంటనే బాబు ఏదో గుర్తొచ్చినట్టు "అమ్మా తను నా చెల్లే కదా! ఒక గ్లాస్ జ్యూస్ నేను ఇవ్వలేనా?" అంటాడు.

అప్పుడు పాప "నేను అన్నయ్యకు కిడ్నీ ఇవ్వడానికి కూడా రెడీ మమ్మీ. తనకు మూడు కిడ్నీలుంటే ఉండనివ్వు" అంటుంది. అది విన్న సమత హృదయం పొంగిపోతుంది.

ఇలాంటి సంఘటనలు మనం నిత్య జీవితంలో చాలా అరుదుగా చూస్తుంటాం. నాది అనుకున్నదాన్ని ఇవ్వడానికి త్యాగనిరతి ఉండాలి. దానికంటే ముందు దానికి చాలా ధైర్యముండాలి. కావాల్సిన దానికన్నా ఎక్కువ ఉన్నప్పుడు ఇవ్వడం వేరు. మనకు సరిపడా ఉన్నప్పుడు కూడా అందులోనుంచే తీసి ఇవ్వడం వేరు. దానికి చాలా గట్స్ ఉండాలి. చాలామంది చనిపోయిన తర్వాత తమ అవయవాలను దానమిచ్చారు. నిజంగానే వాళ్లు చాలా విశాల హృదయం కలవారు. కానీ బతికుండగానే ఇవ్వడానికి గుండె నిండా ధైర్యముండాలి.

అలాంటి మరో నిజ జీవిత సంఘటనను కూడా ఈ సందర్భంగా తప్పక చెప్పుకోవాలి. కొద్ది సంవత్సరాల క్రితం జరిగిందింది. లిజా అనే పాప ఓ అరుదైన వ్యాధితో బాధపడుతోంది. ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలోనే వుందనుకోండి. అయితే ఆమె శరీరంలోని రక్తం మొత్తం మార్చితే గానీ బతకని పరిస్థితి. పైగా ఐదు సంవత్సరాల తన తమ్ముడి(తరుణ్) రక్తాన్ని ఎక్కించాల్సి వుంది. ఎందుకంటే ఆ పిల్లాడు కూడా ఆ వ్యాధి ఉన్న వాడే. అయితే వాడిలో ఆ జబ్బును ఎదుర్కొనే సూక్ష్మజీవులు ఉన్నాయి.

అప్పుడు డాక్టర్ వాడికి పరిస్థితి అంతా వివరించి 'నువ్వు మీ అక్కకి రక్తం ఇస్తావా' అని అడుగుతాడు.

ముందు ఏమీ చెప్పకపోయినా తర్వాత "లిజా బతుకుతుందంటే నేను రెడీ" అంటాడు. పైగా తన అక్క పక్కన ఉన్న బెడ్‌పై నవ్వుతూ పడుకుంటాడు.

రక్తం ఎక్కిస్తుండగానే పాప బుగ్గలు ఎరుపెక్కుతాయి. అయితే అదే సమయంలో తరుణ్ మొహం పాలిపోతుంది. పైగా అతని మొహంలో నవ్వు మాయమౌతుంది. తన శరీరంలోని రక్తం మొత్తం తీసుకుంటారేమోనని, అప్పుడు తను కూడా చనిపోతానేమోనని అనుకుంటాడు పసితనం వల్ల.

అందుకే "నేను చచ్చిపోతానా" అని వణుకుతున్న గొంతుతో డాక్టర్‌ని అడుగుతాడు. అంటే తన అక్కను బతికించడం కోసం తాను చచ్చిపోవడానికి కూడా సిద్ధమయ్యాడా పసివాడు. అంత చిన్న తనంలోనే ఎంతటి ఉదాత్తగుణం. నిజంగా పూర్తిగా తనది అనుకున్న దానిని ఇవ్వడానికి చాలా మానసిక ధైర్యముండాలి.

మనం కొన్ని ఆహార పదార్థాలను చాలా ఇష్టపడతాం. వాటిని మన స్నేహితులతోనో, పక్క వారితోనో పంచుకోవడానికి ఇష్టపడం. మనకిష్టమైన బొమ్మలను కాసేపు మన ఫ్రెండ్స్‌కి ఇవ్వడానికి ఒప్పుకోం. అలాగే ఇప్పుడు మనకున్న పదిరూపాయల్లో నుంచి లేని వారికి ఒక రూపాయి దానం చేయడానికి ధైర్యం చేయగలిగితేనే రేపు మనకు కలిగినప్పుడు ఎదుటి వారికి మరికొంత ఎక్కువ ఇవ్వగలిగే ధైర్యం వస్తుంది. నిజంగా మమత, తరుణ్ వంటి వారిని గౌరవించాలి. వారి నుంచి మనం చాలా నేర్చుకోవాలి. ఇప్పటి నుంచి మనం కూడా కిడ్నీ అంత పెద్ద అవయవాలు కాకపోయినా కనీసం ప్రాణాపాయం ఉన్న వారికి రక్తం ఇవ్వడానికైనా సిద్ధంగా వుందాం.

- సంధ్య

కథ

కరివేపాకు

- గనారా

కాళ్ళు బారాచాపుకుని గోనెపట్టామీద కూర్చుంది. పేడ, పుట్టమన్నుతో అలికిన నేల. వెదురు కర్రలతో దడికట్టి మన్ను పూసిన గోడల మధ్య సేద తీరుతుంది నడివయస్సు రంగమ్మ. చుక్కల సున్నంబొట్లు పెట్టిన అరుగులు, గోడలు రిసార్టులలోనూ, లలిత కళాతోరణంలోనూ ఆధునికుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి విడిదుల మల్లే! ఏషియన్ పెయింట్సును తలదన్నే విధంగా పసుపు పచ్చగా మెరిసే గోడలతో ఉన్న గుడిసె, 30 ఏళ్ళ కిందట ఆమె అయ్య రోడ్డు పక్కన పూరవతల రాటపాతి పాక వేశాడు. లేత ఆకులను తలపించే ఆ చిట్టి చేతులతో అయ్యకు పుల్లా పుడక అందిస్తూ నిర్మించుకున్న రంగమ్మ రాజమహల్ అది.

ఎవరన్నా వచ్చి బెదిరించినా బెదరలేదు. పనికి రాని ప్రభుత్వభూమి. చిన్నా చితక బతుకుల వాళ్ళు అక్కడే పాకలు వేసుకున్నారు. తన ధైర్యమే వారి ధైర్యం, వారి ధైర్యమే ఆమెకు కొండంత అండ. మురికి కాలువలను దారి మళ్ళించి, చెత్తా చెదారం తప్పించి నివాసయోగ్యంగా మార్చుకున్నారు అక్కడి జనం. తప్పించుకోలేని అధికారులు చిన్న చిన్న సౌకర్యాలు ఏర్పాటు చెయ్యక తప్పలేదు. అర్థ కిలోమీటరు దూరంలోని పార్కు దగ్గర మరో రెండు కుళాయిలను మున్సిపాలిటీ ఏర్పాటు చేసింది. అక్కడక్కడా వీధిలైట్లు, కచ్చారోడ్డు. అది చిన్నపేటగా మారిపోయింది.

ఈ పేట నుండే ఉన్నవాళ్ళ, అధికారుల, మధ్యతరగతి కుటుంబాల ఇళ్ళల్లో పాచిపనులకు సరఫరా అవుతుంటారు.

రంగమ్మకు వెనకాముందు ఎవ్వరూ లేకపోయినా ఇళ్ళల్లో పాచిపనులకు ఎప్పుడూ పోలేదు. అయ్య పెరటిలో నాటిన కరివేపాకు, ములగ చెట్లు తనలానే ఏపుగా పెరిగాయి. అయ్యపోయిన తరువాత రంగమ్మకు అవే తోడూ నీడా!

తెల్లవారు జామునే లేచి చెట్టుకు నిచ్చెన ఆన్చి అందినంతమేర కరివేపాకు కోసుకునేది. నాలుగో, ఐదో మునగకాడలు తెంపుకునేది.

ప్రజలకు ఐదు పైసలో పదిపైసలో ఇచ్చి కొనుక్కునే అలవాటు రాలేదు. పిడికెడు బియ్యం వేసి నాలుగు రెమ్మలు తీసుకునేవారు. పది ఇళ్ళు తిరిగితే ఓ అర్ధకేజి బియ్యం- తనకు రోజు గడిచిపోయేది. అప్పుడప్పుడూ ఏ అమ్మన్నా టీ చుక్కను, ఆవకాయబద్దను ఇచ్చేది.

వీధి అరుగులపై ముఖం కడుక్కునే మగవారికి రంగమ్మ బాగా పరిచయం. బిళ్ళ గోచీ వేసి నేత చీరెలో 'కరివేపాకూ కరివేపాకూ' అంటూ వస్తుంటే తమ ఇంటి ఆడపడుచు వస్తున్నట్లే భావించేవారు. 'రంగమ్మ వచ్చిందే' అంటూ భార్యల్ని పిలిచేవారు.

రంగమ్మ జీవితంలో పెద్ద మలుపు లేమీ తిరగలేదు. తన ఇరవయ్యోయేట పెళ్ళి అయింది. పెళ్ళయిన నాలుగేళ్ళకే మొగుడు ఆ పేటలో ఎవరినో లేపుకుపోయాడు. తండ్రీ కాలం చేశాడు.

'గొడ్డొచ్చిన వేళా బిడ్డొచ్చిన వేళా' అంటారు. అలానే రంగమ్మ జీవితంలోనూ జరిగింది. సుబ్రమణ్యం పంతులు ఇంటికి కరివేపాకు వాడుకగా వేస్తుంది. ఆయన రంగమ్మ 'చెవిలో రహస్యం' చెప్పాడు. అది తప్పుడుమాట కాదు కాబట్టి బతికిపోయాడు. ఆలోచించి చెపుతానంది.

పంతులు బంధువుల పిల్ల రహస్యంగా నీలాడబోతుంది. చదువు నిమిత్తం హాస్టల్లో ఉందని చెప్పుకుంటున్నారట! ఎనిమిదో నెల కడుపు. రంగమ్మ పిల్లలను కనని తల్లి అయింది. నరులకు ఈ రహస్యం తెలియకూడదు. అది షరతు!

మొగుడు వచ్చినా రాకపోయినా బెంగలేదు. తన వైపు ఆశగా చూసే వాళ్ళుండరు. పిల్లాడి ధ్యాసలో కోర్కెలు చచ్చిపోతాయి. ఈ ప్రాథమిక అంచనాలతో 'సరే' అంది. పిల్లాడి పాలకు ఒక ఆవు, బాలారిష్టాలకు రెండువేలు, భవిష్యనిధి బ్యాంకులో పదివేలు.

రంగమ్మ ఇవేమీ వద్దంది. తన కష్టంతో పెంచుకుంటానని పౌరుషం చేసింది. కానీ పంతులు గారు ఒప్పించారు. రంగమ్మ ఇంట ఇక నలుసు రావడంతో పేటలో అందరికీ ఆనందం కలిగింది. రాముడు నామకరణం. పంతులుకు రెండేళ్ళకు ట్రాన్స్‌ఫరైంది. ఒకరి అడ్రసుతో మరొకరికి పనిలేదు. తలపై బుట్ట, చంకలో రాముడు. తన రోజువారి పనులు సాగిస్తూనే ఉంది. మధ్యమధ్య బిడ్డ తల్లుల సలహాతో కుర్రాణ్ని ఆరోగ్యంగా పెంచుకుంటోంది.

కంటి పాపలా కాపాడడానికి బడి ముందు నాలుగు సీసాలతో బిళ్ళలు, బిస్కెట్లు, నేరేడుపళ్ళు, సపోటాలు, మొక్కజొన్న పొత్తులు అమ్ముకునేది. రంగమ్మకి కాణీ ఖర్చులేదు. పెరటిలోని వంకాయ, ములగకాడ, కరివేపాకుతో పచ్చడి. భోజనంలో అప్పుడప్పుడూ కోడిగుడ్డు.

ఏ తండ్రికీ, తల్లికీ పుట్టిన బిడ్డో, నాజూకుగా పెంచుకుంది. వాడికి ఐదేళ్ళ చదువు సాగి ఆగిపోయింది. కిరాణా షాపు, సైకిలు షాపు ఏదో ఒకటి చెయ్యడం మానడం. అమ్మకు పదో పరకో చేతిలో పెట్టేవాడు. అది దాచి గుడ్డలు కొనేది.

పిడికెడు పిడికెడు బియ్యంతో రోజులు బాగానే నడిచాయి. బియ్యం స్థానంలో పైసలు రావడంతో గడ్డుకాలం వచ్చింది.

కొడుకు చేతికి అందివచ్చాడు. తనకి ఏ లోటూలేదు కానీ, ఓరోజు పశ్చిమాకాశాన పిడుగులా ఎవరినో తీసుకువచ్చాడు.

'మా అమ్మ రంగమ్మండి!' పరిచయం చేశాడు. "వీళ్ళు బొంబాయి నుంచి వచ్చారమ్మా. మన టౌనులో పెద్దషాపు పెడుతున్నారు. వూళ్ళో అన్ని షాపులూ కలిపితే ఎంత ఉంటుందో వీళ్ళు పెట్టేది అంత పెద్దది"!

"నాతో పనేమిటి"?

"వాళ్ళ షాపులో కాయకూరలు, ఆకుకూరలు, కూడా అమ్ముతారు"! రాముడు సంతోషంతో ఆశ్చర్యంగా చెప్పాడు.

"వాళ్ళకి మన కరివేపాకు చెట్టు కావాలంట"!

"అంత పెద్దచెట్టు వాళ్ళకెందుకురా ! కావాలంటే రోజూ వచ్చి కోసుకునివెళ్ళమను" రంగమ్మ బదులిచ్చింది.

"మనచెట్టు లాంటివి వందకావాలంటమ్మా మార్కెట్టులో వాకబు చేస్తుంటే తీసుకొచ్చాను."

ఆమె ఆశ్చర్యానికి అంతులేదు. నోరెళ్ళబెట్టింది. "సంవత్సరం ఆదాయం మనకు ఒక్కసారే"! రంగమ్మ మనసులో ఆశ పుట్టింది – ఏవేవో లెక్కలు కట్టింది మనసు. పైగా కొడుకు అంత పెద్ద షాపులో ఉంటే ఆడి అందానికి 'ఓనరు' లా ఉండడూ!

వచ్చిన వాళ్ళు ఏవోవో కాగితాలు రాసుకున్నారు. సంవత్సరం ఒప్పందం. తరువాత రేటు పెంచి తిరగ రాసుకుంటారు. రాముడు వచ్చేరాని లెక్కలతో నెలకు మూడొందలన్నాడు. రంగమ్మ కసురుకుంది. ఏడాదికి నాలుగైదు వేలన్నా కావాలని అంది. వాళ్ళు ఆమెతో 'ఊ' అనిపించారు.

రెండురోజులు ఏదో వెలితనిపించింది. ఊహ తెలిసినప్పటి నుండీ ఉన్న దినచర్య మారిపోయింది.

ఆ రాత్రి ఏదోకల.

చెట్టు చుట్టూరా గజ్జల మోత.

కోపంతో చెట్టు ఊగుతున్న భ్రమ. అయ్య కలలో దీనంగా చూసిన చూపులు. తుళ్లి పడి లేచింది. మనసు అశాంతిగా మారింది. అయినా నీతి తప్పకూడదు. నాలుగు ములగకాడలు, రెండు వంకాయలు, ఒక అనపకాయ పట్టుకుని ఎక్కడికి పోతుంది?

క్రమంగా పాదులు పాడయ్యే పరిస్థితి దాపురించింది. కరివేపాకు చెట్టు దగ్గరకు వెళ్ళింది. మాను చేతులతో తాకింది, దుఃఖం పొర్లివచ్చింది. కొంగుతో కన్నీరు తుడుచుకుంది. పాదుల దగ్గర చూసింది. రెండు రోజులుగా శుభ్రం చెయ్యడంలేదు. కొబ్బరి ఈనెల చీపురు తీసుకొని శుభ్రం చేసి నిట్టూర్పు విడిచింది.

ఏమిటో!!

తన జీవితకాలంలో ఇప్పటి వరకూ అనుభవించని నిస్సత్తువ. నీరసం ఎప్పుడైనా నలతగా ఉంటే ఏ అమ్మన్నా టీ ఇచ్చేది. రంగమ్మ కూడా ఏ ఇల్లాలన్నా నీరసంగా కనబడితే వాళ్ళ చేతుల్లో తడిగుడ్డలు స్వతంత్రంగా తీసుకుని పిండి ఆరేసేది. ఏ ఇంటి బావి దగ్గరన్నా అంట్లు వుండిపోతే సహాయపడడం కోసం ఆలోచించేది కాదు. ఇప్పుడు తనకు తానే పరాయిదిగా మారిపోయింది!

"ఒరే రాముడూ... మనం తప్పు పని చేసినట్లు ఉన్నాంరా!"

"ఏటే..."!

'చెట్టు ఇచ్చేయడం !'

రంగమ్మ డబ్బు మనిషికాదు. గతి తప్పిన తల్లి బిడ్డను ఇస్తే, ఎన్ని ఆటుపోట్లు వచ్చినా తన బాధ్యతను నిర్వహించిన విశాల హృదయం కలదే కదా!

"తెల్లారు గట్టేలేచి ఆ నాలుగు వీధులు తిరగకపోతే కానీ కాళ్ళు ఆడటం లేదురా.. బెంగగా ఉందిరా!"

"నాలుగు రోజులుపోతే అదే అలవాటవుతుంది. కూరలు పట్టుకెళ్ళు!"

రంగమ్మకు కోపం – దుఖ్ఖం రెండూ వస్తున్నాయి!.

"మా అయ్య పోయిన రెండో నాడే బుట్ట పట్టుకుపోయాను. మీ బాబు నన్ను ఒగ్గేసి పోతే బెంగపడలేదురా!"....

"ఆ డబ్బు వాళ్ళ మొహం మీద కొట్టి, చెట్టు ఇవ్వనన్నాని చెప్పు" కచ్చితంగానే చెప్పుతూ ఏడుపు లంకించుకుంది. తన తప్పు తనకు తెలిసింది. దాన్ని సరిదిద్దు కోవాలి. అవసరమైతే తగాదా అన్నా పడాలనే నిశ్చయానికి వచ్చింది.

"వాళ్ళు ఒప్పుకోరేమోనే!"

"నువ్వెళ్ళరా! లేకపోతే

మొగుడు వచ్చినా రాకపోయినా బెంగలేదు. తన వైపు ఆశగా చూసే వాళ్ళుండరు. పిల్లాడి ధ్యాసలో కోర్కెలు చచ్చిపోతాయి. ఈ ప్రాథమిక అంచనాలతో 'సరే' అంది. పిల్లాడి పాలకు ఒక ఆవు, బాలారిష్టాలకు రెండువేలు, భవిష్యనిధి బ్యాంకులో పదివేలు.

రంగమ్మ ఇవేమీ వద్దంది. తన కష్టంతో పెంచుకుంటానని పౌరుషం చేసింది. కానీ పంతులు గారు ఒప్పించారు. రంగమ్మ ఇంట ఇక నలుసు రావడంతో పేటలో అందరికీ ఆనందం కలిగింది. రాముడు నామకరణ. పంతులుకు రెండేళ్ళకు టాన్స్‌ఫరైంది. ఒకరి అడ్రసుతో మరొకరికి పనిలేదు. తలపై బుట్ట, చంకలో రాముడు. తన రోజువారి పనులు సాగిస్తూనే ఉంది. మధ్యమధ్య బిడ్డ తల్లుల సలహాతో కుర్రాణ్ణి ఆరోగ్యంగా పెంచుకుంటోంది.

కంటి పాపలా కాపాడడానికి బడి ముందు నాలుగు సీసాలతో బిళ్ళలు, బిస్కెట్లు, నేరేడుపళ్ళు, సపోటాలు, మొక్కజొన్న పొత్తులు అమ్ముకునేది. రంగమ్మకి కాణీ ఖర్చులేదు. పెరటిలోని వంకాయ, ములగకాడ, కరివేపాకుతో పచ్చడి. భోజనంలో అప్పుడప్పుడూ కోడిగుడ్డు.

నేనెళతాను".

"ఇందా నీ డబ్బు – నేను చెట్టు వదులుకోను అదే నా జీవితం" కుండ బద్దలకొట్టినట్టు రంగమ్మ చెప్పింది.

"వేలిముద్ర వేసేటప్పుడు ఉండాలి జ్ఞానం. ఇక్కడ అల్లరి చేస్తే పోలీసులను పిలుస్తాను" స్వరం పెంచాడు. రంగమ్మకు అరికాలు మండింది.

"నేను మంచిదాన్ని కాదు. నా కొడుకును అమాయకుణ్ణి చేసి వప్పించావు. ఏమైనా సరే నేను చెట్టు దగ్గరికి ఎవ్వరినీ రానియ్యను. నా కాగితాలు ఇచ్చేయ్"!

"నేను మంచిగా చెప్పుతున్నాను. నా బతుకు పోతే ఊరుకుంటననుకుంటున్నావా! ఈ వ్యాపారం ఎలా చేస్తావో అదీ చూస్తాను!"

రంగమ్మ ఆ షాపింగ్‌మాలుకు అడ్డం కూర్చుంది. జనం పోగయ్యారు. నిన్న కాక మొన్ననే తెరిచిన దుకాణమైంది. మేనేజరుకు చెమటలు పట్టాయి. అల్లరవుతుందని అర్థమైంది. రంగమ్మకు అన్యాయం జరిగి ఉంటుందని అక్కడికి చేరిన వారికి అర్థమైయింది.

పోలీసులు వచ్చి రంగమ్మనూ, మేనేజరునూ స్టేషనుకు తీసుకుపోయారు.

స్టేషనులో చిన్నప్పటి నుంచీ తనకూ, ఆ చెట్టుకూ ఉన్న అనుబంధం చెప్పింది. ఆ వృత్తి మానుకోలేనని మొరాయించింది. నిలువెత్తు బంగారం ఇచ్చినా కుదరదంది. ఆ పేటలో జనానికి తెలిసి పోయింది. ఒక్కొక్కరుగా స్టేషనుకు రావడం ప్రారంభమైంది ఎస్.ఐకి కంగారు పుట్టింది. ఏ కేసు పెట్టాలో అర్థం కాలేదు. రాజీ చేసుకొమ్మని మేనేజరుకు చెప్పి తప్పించుకున్నాడు.

అక్కడినుంచి జనాన్ని తీసుకుని షాపింగ్‌మాలు దగ్గరకు చేరింది. వేరే దారి లేని మేనేజరు రంగమ్మ దారికి వచ్చి కాగితాలు ఇచ్చేశాడు. అక్కడే చించి వాడి మొహం మీద కొట్టి గర్వంగా నడిచిపోయింది కరివేపాకు రంగమ్మ.

మరుసటి రోజునుండి రంగమ్మ కరివేపాకు అందరి ఇళ్ళలోనూ యధావిధిగా దర్శనమిచ్చింది.

చెట్టు, పుట్టలు, గట్లు తినే ఆహారం, ఒక ప్రాంతం ఆచార వ్యవహారల మీద, ప్రాచీన సాంప్రదాయాల మీద దాడి కొనసాగిస్తే.. కరివేపాకు రంగమ్మలు ఎలా ఊరుకుంటారు? ఈ వేళ కూరలో కరివేపాకులా తీసేస్తే? రేపు? ఆ మర్నాడు ఏదో ఒక రోజున మన బతుకుల దాకా ఈ పగుళ్ళు రావా! చూస్తూ ఊరుకుంటామా?

★

చూద్దామా

వైజాగ్ కైలాసగిరి

ఉత్తరాంధ్రలో శిల్పకళా విశేషాలు

\- బడబాగ్ని శంకరరాజు

కళింగ సంస్కృతికి, శిల్పశైలికి ప్రతిరూపాలైన ఉత్తరాంధ్ర శిల్పకళా ఖండాలు గత వైభవాన్ని చాటుతున్నాయి. కాల గమనంలో యుద్ధాల విధ్వంసం నుండి, వాతావరణ పరిస్థితుల ప్రభావానికిలోనై కొంత శిల్పసంపద, చారిత్రక కట్టడాలు కనుమరుగైపోయినా, ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖవారు మిగిలిన వాటిని పరిరక్షించి, పర్యాటకులకు ఆహ్లాదం కలిగేవిధంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ శిల్ప సంపదకు, చారిత్రక కట్టడాలకు ప్రాచీనమైన చారిత్రక నేపథ్యం ఉన్నది.

ఉత్తరాంధ్ర ప్రాంతానికి శాతవాహనుల కంటే ప్రాచీన చరిత్ర ఉన్నది. ఉత్తరాంధ్ర క్రీ.పూ. 467వ సంవత్సరం నుండి 336వ సంవత్సరం వరకూ నందవంశం, మౌర్యవంశం రాజుల పాలనలో ఉండేది. క్రీ.శ. 183లో ఖారవేలుడు కళింగ ప్రాంతంగా పిలిచే ఉత్తరాంధ్రలో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. కళింగ నగరంగా పేర్కొన్న నేటి ముఖలింగం క్రీ.శ. 7వ శతాబ్దం వరకూ ఈ రాజ్యానికి రాజధానిగా కొనసాగింది. కళింగ ఖారవేలుడికి శాతవాహనరాజు శ్రీశాతకర్ణి సమకాలికుడు. క్రీ.శ. 4, 5వ శతాబ్దాలలో మురార వంశంవారు తరువాత వాసిష్ఠ వంశంవారు ఈ ప్రాంతాన్ని పరిపాలించారు. క్రీ.శ. 485 దక్షిణ కళింగలో భాగమైన విశాఖపట్టణాన్ని విష్ణుకుండినులు జయించి స్వాధీనం చేసుకున్నారు. క్రీ.శ. 497లో అధికారంలోకి వచ్చిన గాంగ వంశరాజులు 15వ శతాబ్దం వరకు పరిపాలించారు. క్రీ.శ. 1437 నుండి 1568 వరకు గజపతి రాజుల పాలన కొనసాగింది. ఆ తరువాత గోల్కొండ సుల్తానుల ఆధిపత్యం ఏర్పడింది. వీరి కాలంలో ఫ్రెంచివారు, బ్రిటీష్‌వారి ప్రమేయం కూడా రాజకీయ చరిత్రలో సంచలనం సృష్టించిన సంఘటనలకు, యుద్ధాలకు దారితీసింది. గోల్కొండ సుల్తానుల కాలంలో పన్ను వసూలుచేసే అధికారులుగా ఉన్నవారు అనేక జమిందారులను ఏర్పరచారు. మందస, ఉర్లాం, విజయనగరం, బొబ్బిలి, కురుపాల, కశింకోట మొదలగు రాజ్యాల జమిందారులు వివిధ రాజకీయ శక్తుల పరిపాలనా విధానంలోంచి పుట్టుకొచ్చారు.

గతస్మృతులు గుర్తొస్తాయ్

ప్రాచీన కాలంనాటి రాజులు, జమిందారులు ఉత్తరాంధ్రలో అనేక దేవాలయాలు, కోటలు నిర్మించారు. వాటిలో కొన్ని శిథిలమైపోగా మిగిలినవి పర్యాటకులకు గత స్మృతులను గుర్తుకు తెప్పిస్తుంటాయి. వారిలోని కళాహృదయాన్ని తట్టిలేపుతాయి. శ్రీకాకుళం జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు, పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. నిత్య దీపారాధనతో కళకళలాడే అరసవెల్లిలోని సూర్యదేవాలయం దేశంలోనే ఏకైక సూర్యదేవాలయంగా ప్రసిద్ధి చెందింది. శ్రీకాకుళంలోని ఉమారుద్రకోటేశ్వరాలయం, శ్రీముఖ లింగంలోని శ్రీముఖలింగేశ్వరుని ఆలయం, శ్రీకూర్మంలోని కూర్మనాథుని ఆలయం, వెళియా పుట్టి రాధాగోవింద స్వామి ఆలయాలు ఈ జిల్లాలో గల ముఖ్య పుణ్యక్షేత్రాలు. గాంగ - చాళుక్య శిల్పరీతిలోని ఈ ముఖలింగేశ్వర ఆలయాన్ని గాంగ వంశ కామార్ణవుడు నిర్మించాడు. రెండు ప్రాకారాలున్న ఈ ఆలయంలో అశోకుని పూర్ణకుంభం, మూడు పాదాల భృంగేశ్వరుడు, మూడు శిరస్సులతో కూడిన మహేశ్వరుని విగ్రహం, ఏకపాద కాలభైరవుని విగ్రహాలూ ఉన్నాయి. ఇక్కడి సోమేశ్వర ఆలయాన్ని కూడా గాంగరాజులే నిర్మించారు. ఇది ఇండోఆర్యన్ శిల్పశైలిలో నిర్మితమైంది. భీమేశ్వరాలయాన్ని రెండో వజ్ర హస్తదేవుడు నిర్మించాడు. చోళశిల్పరీతిలో నిర్మించిన ఈ ఆలయంలో సుందరమైన శిల్పాలున్నాయి.



కళింగలో....



ముఖలింగేశ్వర ఆలయప్రస్తావన స్కందపురాణంలో ఉంది. ఇందులోని కథనాన్ని అనుసరించి ముఖలింగాన్ని దక్షిణకాశి అని కూడా వ్యవహరిస్తారు. కాశీలోని లింగదర్శనం, గంగలో స్నానం, శ్రీశైల శిఖర దర్శనం, ముఖలింగంలో ముఖ దర్శనం చేసుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం. శివరాత్రి రోజున లక్షలాది మంది భక్తులు ఇక్కడికి స్వామి దర్శనం కోసం వస్తుంటారు. 16వ శతాబ్దంలో గాంగరాజు దేవేంద్రవర్మ ఈ దేవాలయాన్ని ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేశాడు. రథసప్తమి రోజున సూర్యనారాయణస్వామి ఉత్సవాలు కనుల విందుగా జరుగుతాయి.

శ్రీకాకుళానికి 15 కిలోమీటర్ల దూరంలో గల శ్రీకూర్మంలో శ్రీకూర్మనాథ ఆలయం ఉంది. జ్యేష్ఠ బహుళ ద్వాదశినాడు శ్రీకూర్మనాధుని జయంతిని పెద్దవేడుకగా నిర్వహిస్తారు. శ్రీకాకుళంలో బౌద్ధమత క్షేత్రాలకు కొదవలేదు. ప్రసిద్ధిచెందిన సంగమేశ్వరకొండ ఈ జిల్లాలోనే వుంది. ఆముదాలవలస దగ్గరున్న దంతవక్తృనికోట, శ్రీకాకుళంలోని జామియా మసీదు ఈ జిల్లాలోని ప్రముఖ చారిత్రక ప్రదేశాలు. విదేశీ పక్షులకు ఆలవాలమైన తేలుకుంచి, తేలినీలాపురం, ఆహ్లాదాన్ని కలిగించే కళింగపట్నం, బారువా సముద్ర తీరప్రాంతం, సుందర, రమణీయ దృశ్యాలకు నెలవైన ఉద్దానం తోటలు, మహేంద్రగిరి పర్వతాలు, గుండాహతి జలపాతం, ఈ జిల్లాలో ఉన్నాయి.

ఇవేకాక గ్రామదేవతల కేంద్రాలు కూడా ఇక్కడి జానపద సంస్కృతికి తార్కాణాలుగా నిలిచాయి. పాలకొండ, కోటదుర్గ, రాజాం, పోలిపల్లి, పైడితల్లి, పాతపట్నం నీలమణి దుర్గతల్లి మొదలగు గ్రామదేవతలు ఈ జిల్లాలో లక్షలాది మంది భక్తుల పూజలందుకుంటుంటారు.

వెయ్యేళ్ల ప్రాచీన శిల్పకళాసంపద

1979వ సంవత్సరంలో విశాఖపట్నం, శ్రీకాకుళం, జిల్లానుండి విడిపోయి విజయనగరం ప్రత్యేక జిల్లాగా ఏర్పడింది. వేయి సంవత్సరాల ప్రాచీనత కలిగిన శిల్ప సంపద విజయనగరం జిల్లాలో ఉంది. ప్రాచీన శిల్పాలకు మెంటాడ మండలంలోని జయతి గ్రామం కేంద్రం. ఇక్కడి ప్రాచీన శివాలయం ప్రాంగణంలో రెండు తలల సింహం, రుద్రావతారం, నటరాజ విగ్రహం, నంది విగ్రహం, దుర్గాదేవి విగ్రహాలు ఉన్నాయి. నటరాజ విగ్రహంలో శివుడు పదహారు చేతులతో వివిధ ఆయుధాలు ధరించి శివతాండవం చేస్తున్న భంగిమ, అనేక ఆయుధాలు ధరించి రౌద్రరూపంలో ఉన్న ఆదిపరాశక్తి నాటి శిల్పుల నైపుణ్యానికి చిహ్నాలుగా నిలిచాయి. జైనమతం ప్రాచుర్యంలో ఉన్న కాలంలో జయతి జైనమత కేంద్రంగా విలసిల్లిందని ప్రతీతి. కార్తీకమాసం, శివరాత్రి పర్వదినాలలోనూ, మిగతా రోజులలోనూ చరిత్ర పరిశోధకులతోనూ, సందర్శకులతోనూ జయతి ఎప్పుడూ సందడిగానే ఉంటుంది.

బొబ్బిలికి 25 కిలోమీటర్ల దూరంలో బలిజిపేట మండలంలోని నారాయణపురం గ్రామంలో మరొక అద్భుతమైన ప్రాచీన దేవాలయం ఉంది. అదే శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం. దీనిని తూర్పుగాంగ రాజులు 1000 సంవత్సరాల క్రితం నిర్మించారు. ఒరిస్సా దేవాలయాల శిఖరాలను పోలివున్న ఈ ఆలయ గర్భగుడి శిఖరాగ్రం 30 అడుగుల ఎత్తు ఉంది. గర్భగృహం ద్వారంపై గల నవగ్రహాలు, గజలక్ష్మి విగ్రహాలు, గుడి గోడపై మహిషాసురమర్ధిని, శివుడు, ఏకపాద మూర్తి, సరస్వతి, అర్ధనారీశ్వరి, దుర్గ, గంగ, యమున, హరిహర, కార్తికేయ, బ్రహ్మ, విష్ణు, నటరాజ విగ్రహాలు ఉన్నాయి. పైకప్పుల మీద రెండు వరుసలలో మహిషాసురమర్ధనం గాథా శిల్పాలు, సీతారాములు, బంగారులేడి ఉదంతం, సీతాన్వేషణ, ఆంజనేయుని ఉదంతం, రామ రావణ యుద్ధ దృశ్యాలను శిల్పరూపంలో చక్కగా మలిచారు. దక్షిణ భాగం కప్పుపైన క్షీరసముద్ర మధనం దృశ్యాన్ని సుందర శిల్పాలుగా మలిచారు. నీలకంఠేశ్వర ఆలయం సమీపాన సంగమేశ్వర ఆలయం ఉంది. ఈ గుడిగోపురం ఎత్తు 20 అడుగులు. గర్భగుడి మధ్యలో శివలింగం ప్రతిష్ఠించి ఉంది.

ఇక్కడే నీలేశ్వర ఆలయం, మల్లిఖార్జున ఆలయం ఉన్నాయి. నీలేశ్వర ఆయలం ముందు ఇత్తడి లోహంతో నిర్మించిన 50 అడుగుల ధ్వజస్తంభం ఉంది. గర్భగుడికి ఎదురుగా ఉన్న నందీశ్వర విగ్రహం వేయి సంవత్సరాల దేవాలయ చరిత్రను వేయికళ్ళతో ఆస్వాదించమని ఆహ్వానిస్తున్నట్లుంటుంది.

మూడు మతాల కేంద్రంలోనూ...

మూడు మతాలకు కేంద్ర స్థానమైన రామతీర్థంలో కూడా శిల్పకళకు కొదవలేదు. సమీపంలోని "గురుభక్తి"



బొబ్బిలి కోట



వైజాగ్ శివాజీ పార్క్



భీమిలిలో శిల్ప సౌందర్యం



అరకు అందాలు..

కొండపైన బౌద్ధ, జైన అవశేషాలున్నాయి. రామతీర్థం దేవస్థానానికి సమీపంలో పాండవుల గుహల్లో దుర్గాదేవి విగ్రహం ఉంది. నీలాచలం కొండపైన కొదండరాముని విగ్రహం, శేతాచలం కొండపైన సీతారామచంద్ర జగపతిరాజు సీతారామాలయం నిర్మించారు.

ఈ ఆలయంలోని సీతారామలక్ష్మణ విగ్రహాలు నీటి మడుగులో లభించినందువల్ల ఈ ప్రాంతానికి రామతీర్థం అనిపేరు వచ్చిందని కథనం.

బలిజిపేట మండలంలోని కామలింగేశ్వరాలయం, శృంగవరపుకోట సమీపంలోని పుణ్యగిరిలో ఉన్న పరమేశ్వర ఆయలం, బొబ్బిలిలోని వేణుగోపాల స్వామి ఆలయం, ఆకర్షణీయమైన శిల్పాలు, చిత్రలేఖనాలతో కనువిందు చేసే కుమిలి దేవాలయ సముదాయం విజయనగరం జిల్లాలోని ఇతర శిల్ప కళాకేంద్రాలు. విజయనగరం, రామతీర్థం, శ్రీకూర్మం, అరసవెల్లి, సింహాచలం, మండపూటి, కోటిపల్లి మొదలగు ప్రదేశాలలో మొత్తం 104 దేవాలయాలను నిర్మించారు.



కళింగలో....

విజయనగరంలో పైడితల్లి ఆయలం పూల్‌భాగ్, కోట, గంటస్థంభం, బొబ్బిలిలో కోట, బొబ్బిలి యుద్ధస్థంభం, తాండ్రపాపారాయుడి విగ్రహం ఇతర దర్శనీయ స్థలాలు.

విజయనగరం, పైడితల్లమ్మ జాతర, శంబర పోలమాంబ జాతర, జామి ఎల్లారమ్మ జాతర, పోలిపిల్లి పైడితల్లి జాతరలు ఆయా పర్వదినాల్లో మైదాన ప్రజలను, గిరిజనులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. చింతపల్లి వద్దగల సముద్రతీర ప్రాంతం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుంది.

అడుగడుగున ఆకట్టుకునే శిల్పాలు

విశాఖపట్నం జిల్లాలో సింహాచలం వంటి ప్రసిద్ధ దేవాలయంతో పాటు కనువిందుచేసే ప్రకృతి దృశ్యాలు ఎన్నో ఉన్నాయి. సముద్ర మట్టానికి 800 అడుగుల ఎత్తులో ఈ ఆలయం నిర్మించి ఉంది. ఈ ఆలయాన్ని సింహాకృతి గల కొండపైన నిర్మించారు. నరసింహస్వామి ఏడాది పాటు చందన దారుడై ఉంటాడు. ఈ ఆలయంలో అడుగడుగున అద్భుతమైన శిల్పాలు మనకెదురవుతాయి. నరసింహస్వామి నిజరూప దర్శనం వైశాఖమాసంలో జరుగుతుంది. దీనినే చందనోత్సవం అంటారు. ఆ రోజున లక్షలాదిమంది భక్తులు వస్తారు.

విశాఖ పట్టణంలో కనకమహాలక్ష్మి ఆలయం ముఖ్యమైంది. క్రీ.శ. 1515లో విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణ దేవరాయలు గజపతి రాజులపై పొందిన విజయానికి చిహ్నంగా పొట్నూరు వద్ద విజయస్థంభం ప్రతిష్ఠింపచేశాడు. అయితే ప్రస్తుతం ఈ స్థూపం భూమిపైన మూడు అడుగులు మాత్రమే కనిపిస్తుంది.

గోస్తనీ సాగర సంగమం ప్రదేశంలో చోళులు నిర్మించిన చోళేశ్వరాలయం, విజయనగర సంస్థానాధీశులు నిర్మించిన శ్రీ వేణుగోపాలేశ్వర ఆయలం, శ్రీ చంద్రశేఖర ఆలయం, శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఉన్నాయి. ఇక్కడ భీమేశ్వరాలయం కూడా ఉంది. పోర్టు కార్యాలయం, భీముని పట్నం, పురపాలకసంఘం కార్యాలయం ఇక్కడే ఉన్నాయి.

విశాఖపట్టణం జిల్లాలో చారిత్రక కట్టడాలు, దర్శనీయ ప్రదేశాలు అనేకం ఉన్నాయి. బౌద్ధమత కేంద్రాలైన బావికొండ, బొజ్జన్నకొండ విశాఖపట్టణం జిల్లాలోనే ఉన్నాయి. కళింగకోటలో బాహుబలేంద్రుల కోట, దుర్గా మాడుగుల కోట, భీమిలి లైట్‌హౌస్, పాండ్రంకి, చింతపల్లి ప్రాంతాలలోని అల్లూరి సీతారామరాజు స్మారకచిహ్నాలు ముఖ్యమైన దర్శనీయ ప్రదేశాలు.

విశాఖపట్టణంలో కైలాసగిరి పార్క్, ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాల, రామకృష్ణ బీచ్, ఉడాపార్క్, రుషికొండ బీచ్, ముదసర్లోవ రిజర్వాయర్, శివాజీ పార్క్, సాగరదుర్గ ఆలయం, విశాఖ ఒడరేవు, నౌకా నిర్మాణకేంద్రం మొదలగు అనేక పర్యాటక ప్రదేశాలున్నాయి.

ప్రకృతి అందాలకు ఆలవాలం అరకు. ఆంధ్రా ఊటీగా పేరు పొందింది. అరకులో పద్మావతి గార్డెన్స్, దుంబ్రిగుడ, చాపరాయి ముఖ్యంగా బొర్రాగుహలు, పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. రణజిల్లేడ వాటర్ ఫాల్స్, తాడిగుడ జలపాతాలలో పర్యాటకులు స్నానమాచరించి సేద తీరుతారు. యాంత్రికజీవితం నుంచి బయటపడి, కొంతకాలం సేదతీరాలని అనుకునే వారందరినీ ఈ ప్రదేశాలు ఆహ్వానిస్తుంటాయి.

★







గత వైభవ చిహ్నాలు ఈ సౌందర్య శకలాలు

గత చరిత్రకు దర్పణాలు శిథిల శిల్పాలు, కట్టడాలు. ఏదేశమయినా ఒకప్పుడు ఎంతటి ఉచ్ఛస్థితిలో ఉండేదో తెలుసుకోవడానికి ఇప్పటికీ నిలిచి ఉన్న వారసత్వ చిహ్నాలు ఒక చక్కటి ఆధారం. అలాంటి చారిత్రక ఆధారాలను ఎంతో అందంగా తన ఫోటోలలో బంధించారు హైదరాబాదుకు చెందిన మధుగోపాల్. ఓరుగల్లు కాకతీయ కోట, హొయలొలికించే ఆనాటి శిలాతోరణాలు ఇప్పుడు శిథిలాలుగానే మన ముందున్నాయి. ఆ శిథిలాల మధ్య నిలబడిన ఏ ఒక్కరయినా ఆనాటి వైభవాన్ని వూహించుకొని పులకించకుండా ఉండ లేరు. అదేమాదిరి హంపి విజయనగర శిథిలాలు. హైదరాబాదులోని గోల్కొండ కోట విషయమూ ఇంతే. మరి నిలువెత్తు సౌందర్యం పోతపోసినట్లుండే హాలెబీడులోని హొయసల శిల్పాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇంతటి సౌందర్యం భారతీయుల సొత్తు అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతాము. అంతటి అపురూప వారసత్వానికి ఇప్పుడు మనం ఇస్తున్న విలువ ఎంత? వాటిని ఏ మేరకు కాపాడుకోగలుగుతున్నాం. ఇలాంటి స్పృహను పెంపొందించడానికే మధుగోపాల్ తన ఫోటోల ద్వారా ప్రయత్నించారు. అందుచేతనే ఆయన తన ఫోటోలలో అద్భుతమైన ఆనాటి శిల్ప, వాస్తు సౌందర్యాన్ని చూపించడానికి మాత్రమే కాకుండా, ఇప్పటి వాటి దుస్థితికి అద్దంపట్టడానికి సైతం ఏకసమయంలో ప్రయత్నించారు. దానిలో సఫలమయ్యారు కూడ. ఆ శిథిలాలను, ప్రస్తుత జనజీవనాన్ని అనుసంధిస్తే మరింత బావుండేది. లండన్, ఎఆర్‌పిఎస్ సాధించిన ఈ ఛాయాచిత్రకారుని ఫోటోల నాణ్యత గురించి వేరుగా చెప్పనక్కర లేదు. ఈ చిత్రరాజాలను హైదరాబాద్‌లోని ఐకానో ఆర్ట్ గ్యాలరీలో అక్టోబర్ 24 నుంచి ప్రదర్శిస్తున్నారు.

-విజయరావు.



ముంగిస విశ్వాసం

-సాహిల్

అబ్బో చాలా కాలం నాటి కథ. అప్పట్లో ఓ రైతు వుండేవాడు. చాలా కష్టపడి పొలం పని చేసేవాడు. భార్యకూడా అతనికి సాయంగా పొలం వచ్చేది. వారికి చాన్నళ్ల తర్వాత పాప పుడుతుంది. ఓ రోజు రైతు ఇంటికి వస్తూ వస్తూ ఓ చిన్ని ముంగిస పిల్లను తీసుకొస్తాడు. నల్లటి కళ్లతో, పొడవాటి, వత్తైన తోకతో ముద్దుగా వుండేది. దాన్ని చూచి రైతు భార్య కూడా ముచ్చటపడుతుంది. అప్పుడు రైతు, భార్యతో...

“దీన్ని జాగ్రత్తగా పెంచుకుందాం. మన పాపకు కూడా ఇంటి దగ్గర తోడుగా వుంటుంది. తను పెద్దయ్యాక దీనితో ఆడుకుంటుంది” అంటాడు.

రైతు భార్య అతని మాటలకు ఔనన్నట్లు తలూపుతూ ముంగిసను ఇంట్లోకి తీసుకెళుతుంది. పాపను, ముంగిసను చక్కగా పెంచుతుంటుంది. చూస్తుండగానే పాప, ముంగిస ... ఇద్దరూ ఆరోగ్యంగా చక్కగా పెద్దవుతుంటారు. అయితే ఐదారు నెలలకే ముంగిస బాగా ఎదుగుతుంది. పాప మాత్రం పాపగానే వుంటుంది.

ఓరోజు రైతు భార్య సంతకు వెళ్లాలనుకుంటుంది. అందుకే పాపకు బొజ్జనిండా పాలు పట్టించి ఉయ్యాలలో పండబెట్టి నిద్ర పుచ్చి బయలుదేరుతుంది. అయితే దానికి ముందు భర్తతో “నేను సంతకు వెళుతున్నాను. పాప మీద ఓ కన్నేసి వుంచు. ఈ ముంగిసను, పాపను ఒంటరిగా ఇంట్లో వదిలి వెళ్లడం నాకు ఇష్టంలేదు” అంటుంది.

“నువ్వేం భయపడకు. మన పెంపుడు ముంగిస పాపను జాగ్రత్తగా చూసుకుంటుంది” అంటాడతను.

రైతు భార్య సంతకెళుతుంది. ఉయ్యాలలో పాప నిద్రపోతుంటుంది. రైతుకు చేసే పనేంలేక అలా బయటికెళతాడు. దారిలో కొంతమంది స్నేహితులు కలవడంతో మాట్లాడుతూ కాలక్షేపం చేసిన తర్వాత ఇంటికి తిరుగు ప్రయాణమౌతాడు.

ooo

రైతు భార్య సంతలో తనకు కావాల్సిన వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేసి సంత నుంచి ఇంటికి చేరుతుంది. అయితే అప్పటికి ముంగిస తనకోసం ఎదురుచూస్తూ వుంటుంది. దాని వంటి నిండా రక్తపు మరకలుంటాయి. ఆమె ముంగిసను, దాని వంటిమీదున్న రక్తాన్ని మార్చి మార్చి చూసి పెద్దగా

“రక్తం...బాబోయ్ రక్తం” అని కేక పెడుతుంది.

నిజానికి ముంగిస మొహం మీద, పాదాల నిండా రక్తం వుంటుంది.

“నువ్వు మా పాపను చంపేశావా?” అంటూ పెద్ద పెట్టున ఏడుపు లంకించుకుంటుంది.

కోపంలో మరో ఆలోచన చేయకుండా చేతిలో వున్న కూరగాయల బుట్టతో ముంగిసను చావచితగ్గొడుతుంది. తర్వాత ఏడుస్తూ...లోపల పాప ఊయల దగ్గరకెళ్లి చూస్తే...ఏముంది?

పాప నిద్రలో హాయిగా నవ్వుతూ వుంటుంది.

వెంటనే పరిసరాలను పరిశీలిస్తే ఏముంది? ఆ పక్కనే చచ్చిన పాము నేలమీద కనిపిస్తుంది. అప్పుడు తెలుస్తుంది ముంగిస చేసిన సాయం. అది తన పాప ప్రాణాలు కాపాడింది. అందుకోసం తను దాని ప్రాణాలను పణంగా పెట్టింది. అందుకు ప్రతిగా తనేం చేసింది? అనాలోచితంగా దాన్ని చావ చితగ్గొట్టింది. జరిగిన ఘోరాన్ని తలచుకుని పెద్దగా ఏడుస్తూ ముంగిస దగ్గరకు వెళుతుంది. అప్పటికే అది చనిపోయి వుంటుంది.